విజయవాడ
బుధవారం,
11 మార్చి 2026
సంపుటి: 12, సంచిక: 70
వెల : 6/- పేజీలు : 12

# నినాదం

నిఖార్సైన జర్నలిజం





Published From Vijayawada, Visakhpatnam, Tirupati Editor : Devendra Venappagari



## దద్దరిల్లిన పశ్చిమాసియా

ఇరాన్, లెబనాన్‌లపై భారీగా వైమానిక దాడులు

- భారీగా విరుచుకుపడిన అమెరికా-ఇజ్రాయెల్
- 1,700కు చేరుకున్న మృతులు
- బెట్రూన్‌లో కదిలిపోయిన నివాస భవనాలు, గోడలు
- గల్ఫ్‌పై దాడులతో ఒత్తిడి పెంచుతున్న ఇరాన్

-2లో

## లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం

వాడీవేడిగా మొదలైన చర్చ

- రాహుల్‌గాంధీకి మద్దతుగా నిలిచిన ప్రియాంక
- నిబంధనలు సభ్యులందరూ పాటించాలి
- పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు



-2లో



# రూ. 50 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

## త్వరలో ఏపీ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్

ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్‌గా రాష్ట్రం.. గనుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

రాష్ట్రాన్ని ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరి యల్ హబ్‌గా అభివృద్ధి చేయాలని, ఇందు కు బీచ్‌శాండ్ వంటి ఖనిజాలను సమ ర్థంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆదేశించారు. ఏపీ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్‌ను రూపొందిం చాలని, ఇది రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని తెలిపారు. మంగళవారం సచివాల యంలో గనుల శాఖపై సీఎం సమీక్షించారు. టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ద్వారా వచ్చే పదేళ్లలో రాష్ట్రానికి రూ.50 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా చూడటం, దీని ద్వారా 40 వేల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.



మార్చి 10 (భారత్ న్యూస్)

అరుదైన ఖనిజాల విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధికారులు పరిశీలించాలని సీఎం ఆదేశించారు. వీటికి విలువ జోడించడం (వాల్యూ ఎడిషన్) ద్వారా మరింత డిమాండ్ ఏర్పడుతుందని, దీనిపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. వనరులు సద్వినియోగం చేసుకోవాలంటే వాటిపై అవగాహన పెంచుకోవాలని

- మిగతా 2వ పేజీలో

## ఎన్నిసార్లు చెప్పాలి?

40 మంది ఎమ్మెల్యేలను పిలిచి హెచ్చరించా

- 15 మంది దారికొచ్చారు.. మిగిలిన వారు మారలేదు
- త్వరలో నలుగురైదుగురిపై వేటు
- స్థానిక సంస్థల ఎన్నికల్లోపే కఠిన నిర్ణయాలు
- మంత్రులతో ప్రత్యేక భేటీలో సీఎం

-2లో

కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహార శైలి మారాల్సి ఉన్నదని, వారికి త్వరలోనే తుది హెచ్చరిక చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## రాష్ట్రంపై యుద్ధ ప్రభావం తగ్గించేలా చర్యలు

పౌల్ట్రీ, హార్టీకల్చర్ రంగాల్లో సంక్షోభం తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ

- గల్ఫ్ దేశాల్లోని ప్రవాసాంధ్రుల క్షేమ సమాచారాలపై నిరంతరం ఆరా
- ఉగాదికి 2.50 లక్షల సామూహిక గృహ ప్రవేశాలు
- సీసీ కెమెరా నెట్వర్క్ ద్వారా నేర నియంత్రణ ప్రణాళిక
- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

-6లో



ఇరాన్ యుద్ధ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ తగిన నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గల్ఫ్ దేశాలతో ఉన్న అన్ని అంశాలూ ప్రభావితం అయ్యే అవకాశం ఉంటుందని వాటి వల్ల సంక్షోభం తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మంగళవారం వివిధ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## ప్రతిపక్ష నేతకు అవకాశమివ్వలేదు

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ ఆరోపణలు

- అవిశ్వాస తీర్మానంపై సభలో మొదలైన చర్చ
- స్పీకర్ అందరికీ సమాన అవకాశాలిచ్చారన్న ప్రభుత్వం
- హోంమంత్రి అమిత్ షా ప్రసంగంతో తీర్మానంపై నేడు ముగియనున్న చర్చ



లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాసం తీర్మానంపై మంగళవారం చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వాదాల నడుమ సభలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

-6లో

## రాష్ట్రమంతటా జనసేన ఆవిర్భావ వేడుకలు

జిల్లా కేంద్రాలతో పాటు, మండలాలు, నగరాలు, పంచాయతీల్లోనూ నిర్వహణ

పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ పిలుపు

జనసేన ఆవిర్భావ దినోత్స వాన్ని ఈ నెల 14న అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, నగరా లు, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పిలుపునిచ్చారు.

-6లో





-6లో

## మరో రెండు నెలలు మహాత్మా ఉపాధే

జీ రామ్ జీ మార్గదర్శకాలు వచ్చేదాకా..!

17న రాష్ట్ర అధికారులతో కేంద్రం భేటీ

రాష్ట్రంలో మరో రెండు నెలలపాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక(నరేగా) మే అమలుకానుంది. జీ రామ్‌జీ పథకం ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తామని కేంద్రం ప్రకటించినా.. కొత్త పథకం మార్గదర్శకాలు ఇంకా విడుదల చేయకపోవడంతో ఏప్రిల్, మే నెలల్లో కూడా ప్రస్తుత పథకాన్నే అమలు చేయాలని కేంద్రం సూచించినట్లు సమాచారం.

## అంతర్జాతీయ విమానాశ్రయంగా 'మధురై'

పలు కీలక ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్

ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్ సమావేశం

తమిళనాడులోని మధురై విమా నాశ్రయాన్ని అంత ర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిం చడానికి ప్రధాన మంత్రి మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్ తాజా సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

-2లో



# పోలవరం ఆంధ్రప్రదేశ్ ఆధునిక దేవాలయం

- పుష్కరాలకు ముందే పూర్తికి సన్నాహాలు
- నాణ్యత విషయంలో రాజీలేదు
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



పోలవరం, మార్చి 10 ) పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ కు ఆధునిక దేవాలయం అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రిడాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. గౌరవముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనమేరకు రాష్ట్రంలో చారిత్రక ఘట్టమైన గోదావరిపుష్కరాలకు ముందే, పోలవరం పూర్తి చేయడానికికూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు ఆయనస్పష్టం చేశారు. మంగళవారం ఆయన ప్రాజెక్టుపనులను, ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా.. ఇంజనీరింగ్ నిపుణులు, ఇరిగేషన్అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరంఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరం పూర్తిచేయడం ద్వారా ఇటు ఉత్తరాంధ్ర అటు రాయలసీమకుగోదావరి జలాలు అందించి రాష్ట్రాన్ని సస్యశ్యామలంచేయబోతున్నామని చెప్పారు. ఈ మహా యజ్ఞం ద్వారారాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా చేయడమే గౌరవముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయంగాఆయన పేర్కొన్నారు. అలాగే పోలవరం సహారాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను ఓ క్రమపద్ధతిలోపూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామన్నారు.ఇరిగేషన్ రంగానికి గతంలోనూ, ఇప్పుడు పెద్ద పీటవేసి, అవి పూర్తి అయ్యేలా చేసింది, చేస్తోంది కూటమిప్రభుత్వమే.. అని ఆయన చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణాలకు సంబంధించి పనుల నాణ్యత విషయంలో ఎక్కడా, రాజీ పడే ప్రసక్తే ఉండకూడదని చంద్రబాబు సూచించిన విషయాన్ని రామానాయుడు గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసం అయింది. దాన్ని సరి చేస్తే సరిపోతుంది అని నిపుణులు చెప్పినా నాణ్యత, ప్రజా భద్రత విషయంలో రాజీ పడకూడదనే, కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. సి డబ్ల్యూ సి డిజైన్స్ ప్రకారమే పోలవరం పనులు జరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయ నిపుణుల కమిటీ సూచనలు, ప్రమాణాలు పాటిస్తూ పనులు చేస్తున్నామన్నారు. ఈ పనులను పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిత్యం పర్యవేక్షిస్తుందని.. రామానాయుడు అన్నారు. అలాగే ప్రాజెక్టు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు కేంద్రానికి తెలియజేస్తున్నట్లు చెప్పారు. కొత్త డయాఫ్రం వాల్ 1372 మీటర్లకు గానూ, 1300 మీటర్లు నేటికి పూర్తయిందన్నారు. ఈ నెలాఖరికి మొత్తం పూర్తవుతుందన్నారు. ఈసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో నేలను గట్టిపరచేలా వైబ్రో కాంప్యాక్షన్ పనులు పూర్తి చేశామని చెప్పారు. ప్రాజెక్ట్ అనుసంధాన పనుల్లో ముఖ్యమైన కుడి, ఎడమ కాలువలను ఈ ఏడాది జూన్ కల్లా పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. నిర్వాసితుల నష్టపరిహారానికి సంబంధించి నాడు 2016లో రూ.700 కోట్ల పరిహారం అందించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. మరలా కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు దఫాలుగా 1900 కోట్లు పంపిణీ చేసి నిర్వాసితులకు అండగా నిలిచారన్నారు. నిర్వాశితులను కొంత మంది మధ్యవర్తులు మీకు మావల్లే పరిహారం అందింది అంటూ మోసం చేస్తున్న విషయం మా దృష్టికి వచ్చిందని, మధ్యవర్తుల విషయం లో అధికారులు కఠినం గా వ్యవహారించాలని సూచించారు. నిర్వాసితులు కూడా ఇలా మోసానికి పాల్పడే వారిపట్ల జాగ్రత్త గా ఉండాలని సూచించారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై సూచనలు, సలహాలు, విమర్శలు, డిమాండ్స్ వస్తున్నా, వాటిని మనస్ఫూర్తిగా స్వీకరిస్తామని మంత్రి రామానాయుడు చెప్పారు. ప్రాజెక్ట్ నిర్మాణ నాణ్యత పై గాని, భద్రతా ప్రమాణాలు పాటించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన నొక్కి వక్కాణించారు. మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఈ ఎన్ సి నరసింహ మూర్తి, ప్రాజెక్ట్ అడ్మిన్ అభిషేక్, మరియు కాంట్రాక్టు ఏజెన్సీ ల ప్రతినిధులు, ఇతర ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నిసార్లు చెప్పాలి?

అమరావతి, మార్చి 1 )సచివాలయంలో మంగళవారం సీఆర్డీయే సమావేశంఅనంతరం మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్,వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, పయ్యావులకేశవ్‌తో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా.. తాజా రాజకీయ పరిణామాలతోపాటుపార్టీ క్యాడర్‌లో నెలకొన్న అసంతృప్తిని తొలగించేందుకుతీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆరు నెలలక్రితం రాష్ట్రంలో 40 మంది ఎమ్మెల్యేల పనితీరుపైతాను అసంతృప్తితో ఉన్నానని, తాను వారిని పిలిచిహెచ్చరించడంతో 15 మంది దారి కొచ్చారని, మిగిలినవారు వ్యవహరిస్తున్న తీరుపై తన వద్ద నివేదికలుఉన్నాయన్నారు. త్వరలో నలుగురైదుగురి పై వేటుతప్పదని సీఎం.. మంత్రుల వద్ద వ్యాఖ్యానించారు.అలాంటి వారిని పిలిచి ఫైనల్‌గా మాట్లాడతానని, పద్ధతిమార్చుకోకపోతే మాత్రం తనతో వారికి అదే చివరిసమావేశం అవుతుందన్నారు. రాబోయే స్థానికసంస్థలు, సార్వత్రిక ఎన్నికల్లోపే కఠిన నిర్ణయాలు ఉంటాయని, పనిచేయని వారి స్థానంలో వేరేనాయకులు పనిచేస్తారని తెలిపారు. ఈసారి పార్టీగెలుపు ముఖ్యమని, వ్యక్తుల కోసం పార్టీని బలిపెట్టేప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతేకొంతమందిని వదులుకొని ముందుకు వెళ్లిపోతామన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో వైసీపీ చేస్తున్నఅసత్య ప్రచారాన్ని అసెంబ్లీ వేదికగా తిప్పికొట్టగలిగామని, ఏకసభ్య కమిషన్ నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని నిజాలు వెలుగులోకి వస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. మండలిలో తిరుమల నెయ్యి కల్తీపై వైసీపీ సభ్యులు మాట్లాడకుండా ఇందాపూర్‌పై మాట్లాడి అసలు విషయాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించారని తెలిపారు. మద్యం కుంభకోణంలో వైసీపీ వ్యవహరించిన తీరును, డిస్టలరీల నుంచి తీసుకున్న ముడుపుల వ్యవహారాన్ని ప్రజలు సీరియస్‌గా తీసుకున్నారన్నారు. ముఖ్యంగా నాసిరకం మద్యం కారణంగా ప్రజల ఆరో గ్యం దెబ్బతిన్న వ్యవహారం ప్రజల్లో చర్చనీయాంశంగా మారిందని మంత్రులు.. సీఎంకు వివరించారు. మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులు కూడా త్వరలోనే విచారణకు వచ్చే అవకాశం ఉందని, డిశ్చార్జి పిటిషన్లు వేసి విచారణలో జాప్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అయితే ఈ పిటిషన్లను హైకోర్టు, సుప్రీంకోర్టులు కొట్టివేస్తున్నాయని మంత్రులు వ్యాఖ్యానించారు. ఈ కేసుల విచారణ ప్రారంభమైతే జగన్ ప్రతి రోజూ కోర్టుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. కాగా, వైసీపీ హయాంలో దళితులు, బీసీలు, ఇతర వర్గాలపై జరిగిన దాడుల కేసుల పురోగతిపై కూడా చర్చ జరిగింది. అనంతబాబు డ్రైవర్ సుబ్రమణ్యం హత్య, రేపల్లెలో అమర్‌నాథ్ గౌడ్‌ను సజీవదహనం చేయడం, మాచర్లలో చంద్రయ్య హత్య కేసు, ఇతర కేసుల పురోగతిపై చర్చించారు. వీటిని ప్రజలకు ఎప్పటికప్పుడు గుర్తు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల కు చేరువ చేయడంతోపాటు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళుతున్నామని సీఎం వివరించారు. అదే సమయంలో టీడీపీ క్యాడర్‌లో ఉన్న అసంతృప్తిని తొలగించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా మంత్రులతో సీఎం చర్చించారు. ఎమ్మెల్యేలు, క్యాడర్ మధ్య సమన్వయం ఉంటే ఈ అసంతృప్తి ఉండదని సీఎం పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీలోని కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు ఆర్థికంగా నష్టపోయారని, అటువంటి వారిని గుర్తించి పదవులు ఇచ్చామని ఓ మంత్రి తెలిపారు. అయితే క్యాడర్‌లో ఆశలు ఇంకా ఎక్కువగా ఉన్నాయన్నారు. వైసీపీలా మనం కూడా అడ్డగోలుగా వ్యవహరిస్తే వారికి, మనకు తేడా ఉండదని సీఎం వ్యాఖ్యానించారు. “శిక్షణ కార్యక్రమాలకు పార్టీ మండల, గ్రామస్థాయి నాయకత్వాలను పిలుస్తున్నాం. అలా కాకుండా ఒక్కో నియోజకవర్గంలో ముఖ్యమైన క్యాడర్‌ను, ఎమ్మెల్యేను పిలిచి రెండు రోజులు పార్టీ కార్యాలయంలోనే ఉండేలా చేసి, వారితో మాట్లాడితే వారి నడు మ ఉన్న ఎడం తగ్గుతుంది. ఎవరెవరికి విభేదాలు ఉన్నాయో గుర్తించి వారిని పిలిస్తే వాటిని ఇక్కడే పరిష్కరించి పంపించవచ్చునని ఓ మంత్రి సూచించారు. ఈ ప్రతిపాదన బాగానే ఉందని సీఎం చెప్పారు. యుద్ధం కారణంగా రాష్ట్రంపై పడుతున్న ప్రభావం, గ్యాస్ సరఫరాలో ఇబ్బందులపై చర్చ జరిగింది. రాష్ట్రం నుంచి కోడిగుడ్లు, అరటి, రొయ్యల ఎగుమతులు నిలిచిపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని మంత్రులు తెలిపారు.

# దద్దరిల్లిన పశ్చిమాసియా

- యుద్ధాన్ని ముగిస్తామని ఆ వెంటనే మాట మార్చిన ట్రంప్
- వెనక్కి తగ్గబోమని ఇరాన్ స్పష్టీకరణ
- ట్రంప్ తొలి ప్రకటనతో శాంతించిన ‘చమురు’
- స్టాక్ మార్కెట్లకూ ఉపశమనం



దుబాయ్, మార్చి 10

పశ్చిమాసియా యుద్ధం మరింత తీవ్రమైంది. ఇరాన్, లెబనాన్‌లపై అమెరికా-ఇజ్రాయెల్ భారీ వైమానిక దాడులతో విరుచుకుపడగా.. ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్ దేశాలపై డ్రోన్లు, క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది. ఇప్పటిదాకా యుద్ధంలో మొత్తం 1,700 మంది మరణించారు. ఇందులో ఎక్కువ మంది ఇరాన్ వాసులే. యుద్ధాన్ని త్వరగా ముగించబోతున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తొలుత ప్రకటించడం.. ఆ తర్వాత మరింత తీవ్రంగా దాడులు చేసి హర్మూజ్ జల సంధికి విముక్తి కల్పించి యుద్ధాన్ని ముగిస్తామని ఆయనే మళ్లీ వెల్లడించడం.. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని ఇరాన్ స్పష్టం చేయడం.. మంగళవారం గందరగోళాన్ని సృష్టించింది. యుద్ధాన్ని ముగిస్తామని ట్రంప్ వెల్లడించగానే చమురు ధర 90 డాలర్లకు తగ్గింది. ప్రపంచ స్టాక్ మార్కెట్లు కోలుకున్నాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో మంగళవారం మధ్యాహ్నం పలుచోట్ల పేలుడు శబ్దాలు వినిపించాయి. పలు భవనాలు, గోడలు కదిలిపోయాయి. శిథిలాల నుంచి పలువురిని వెలికితీయాల్సి వచ్చింది. టెహ్రాన్, ఇతర నగరాల్లో దాడులతో బెంబేలెత్తుతున్న వేల మంది ప్రజలు.. చిన్న పట్టణాలు, గ్రామాలకు తరలివెళ్తున్నారు. దాదాపు లక్ష మంది టెహ్రాన్‌ను వీడారని నివేదికలు చెబుతున్నాయి. ఈ నగరంలో 97 లక్షల మంది నివసిస్తున్నారు.

పశ్చిమ ఇరాన్‌లోని అరాక్ నగరంపై జరిగిన దాడిలో ఐదుగురు పౌరులు మరణించారు.

అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటిదాకా 1,255 మంది మరణించారని, 10,000 మంది గాయపడ్డారని ఇరాన్ అధికారులు తెలిపారు.

లెబనాన్ తూర్పు, దక్షిణ ప్రాంతాల్లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భారీగా దాడులు చేసింది. టైర్ నగరంపై రెండు వైమానిక దాడులు జరిగాయి. ఇంకా అల్మజాదిల్, ఛఖ్రా, శ్రీఫా, బెక్కా వాలీలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఇజ్రాయెల్ దాడుల కారణంగా లెబనాన్‌లో 5,00,000 మంది నిరాశ్రయులయ్యారు.

అనసరియా, బింట్ జిబీల్ అయినాతా ప్రాంతాలపై జరిగిన దాడుల్లో నలుగురు మృతి చెందారు. దక్షిణ లెబనాన్‌లోని ఖ్లాయా నగరంలో యుద్ధ ట్యాంకుతో జరిపిన దాడిలో క్యాథలిక్ మత గురువు అల్-రహీ మరణించారు. లెబనాన్‌లో ఇప్పటిదాకా 486 మంది మరణించారు. లెబనాన్‌లోని ఖియాంలో ఇజ్రాయెల్ సైనికులపై మిలిటెంట్లు దాడులు చేశారు. ఈ ఘటనలో 3 మెర్కావా ట్యాంకులు, 3 వాహనాలు దగ్ధమయ్యాయి.

ఇరాక్‌లోని కిర్కుక్‌లో ఇరాన్‌కు మద్దతిచ్చే మిలిటెంట్ గ్రూపుపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఐదుగురు మిలీషియా సభ్యులు మృతి చెందారు. నలుగురు గాయపడ్డారు.

**సైరన్ల మోత**

ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్‌లోని అరబ్ దేశాలపై మంగళవారం ఇరాన్ దాడులతో విరుచుకుపడింది. పలు నగరాల్లో సైరన్ల మోత మోగింది.

ఇజ్రాయెల్‌లోని జెరూసలెంలో సైరన్లు మోగాయి. టెల్ అవీవ్‌లలో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. రక్షణ వ్యవస్థలు క్షిపణులను అడ్డుకున్నాయి. ఇజ్రాయెల్‌పైకి హెజ్‌బొల్లా క్షిపణులను ప్రయోగించింది. మధ్య ఇజ్రాయెల్‌లో హెజ్‌బొల్లా జరిపిన దాడిలో 16 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్‌లోని సఫద్‌లో ఉన్న గివా డ్రోన్ కంట్రోల్ సెంటర్‌పై క్షిపణులను, యిఫ్తా బ్యారక్‌పై రాకెట్లను ప్రయోగించామని హెజ్‌బొల్లా ప్రకటించింది.

దుబాయ్‌లోని నూతన వ్యాపార హబ్‌పైకి క్షిపణులు దూసుకొచ్చాయి. పెట్రో కెమికల్ ప్లాంట్లున్న రువాయిస్‌లో డ్రోన్ దాడితో మంటలు అంటుకున్నాయి.

ఇరాక్‌లోని ఎర్బిల్‌లో ఉన్న యూఏఈ కాన్సులేట్‌పై జరిగిన దాడిలో సామగ్రి ధ్వంసమైంది.

బహ్రెయిన్ రాజధాని మనామాలోని నివాస భవనంపై ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో 29 ఏళ్ల మహిళ మృతి చెందగా.. 8 మంది గాయపడ్డారు.

సౌదీ అరేబియాలోని చమురు కేంద్రాలున్న తూర్పు ప్రాంతంపైకి దూసుకొచ్చిన రెండు డ్రోన్లను రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయి. ఇరాన్ నుంచి దూసుకొచ్చిన 6 డ్రోన్లను కువైట్ నేషనల్ గార్డ్ కూల్చివేసింది.



# లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 10

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాపై మంగళవారం ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్ సభలో వాడివేడిగా చర్చ సాగింది. ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో ప్రవేశపెట్టగా అనంతరం ఈ అంశంపై చర్చ మొదలైంది. ఎంపీ, చైర్‌పర్సన్స్ ప్యానె ల్ సభ్యుడు జగదాంబికా పాల్ ను స్పీకర్‌గా కేంద్రం ఎంపిక చేసింది. ఆయన ఆధ్వర్యం లో అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో చర్చ కొనసాగుతోంది.అవిశ్వాసంపై చర్చకు స్పీక ర్ 10 గంటల సమయం కేటాయించా రు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. కాంగ్రెస్ ఎంపీ జావేద్ స్పీకర్ పై మంగళవారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. స్పీకర్ నిష్పక్షపాతంగా వ్యవహరిం చడం లేదని ఆరోపిస్తూ కాంగ్రెస్ తీర్మానం ప్రవేశ పెట్టింది. ముఖ్యంగా రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లా డేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబె పై చర్యలు తీసుకోకపోవడం వంటి కారణాలతో విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చాయి. కాగా ఈ అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందాలంటే సాధారణ మెజార్టీ అయిన 272 ఓట్లు కావాలి. ప్రస్తుతం లోక్‌సభలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 293 సంఖ్యాబలం ఉంది. ప్రతిపక్షాలకు 238 మంది ఎంపీలు ఉన్నారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. రాజ్యాంగం ప్రకారం చట్టాలు, నిబంధనలకు అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. ఏ వ్యక్తి అయినా తనను తాను అన్నింటికీ అతీతుడిగా భావించినప్పుడు, ఆయన్ని నిలదీయడం చాలా ముఖ్యం అని రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష ఎంపీలను మాట్లాడనివ్వకుండా స్పీకర్ పక్షపాతం చూపుతున్నారనే ఆరోపణలు గురించి రిజిజు మాట్లాడుతూ ఏ సభ్యుడైనా సభలో మాట్లాడటానికి, సభలో ఉన్నప్పుడు స్పీకర్ దృష్టిని ఆకర్షించడానికి అనుమతించే స్పష్టమైన నియమాలు అమలులో ఉన్నాయన్నారు. అంతకుముందు అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభమైనప్పుడు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ‘ప్రతిపక్షాలకు అత్యంత అంతరాయం కలిగించిన మంత్రిగా ఆయన గుర్తుండిపోతారని’ అన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని గట్టిగా సమర్థించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి తలవంచకుండా నిలబడిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆమె కొనియాడారు. మంగళవారం రాహుల్‌గాంధీ సభలో సత్యాన్ని సంకోచం లేకుండా మాట్లాడుతారని, ఈ వాస్తవాన్ని పాలక పార్టీ జీర్ణించుకోవడం కష్టమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వంపై ప్రియాంక తీవ్ర విమర్శలు చేశారు.

# ప్రధాని మోదీతో దత్తాత్రేయ భేటీ

దిల్లీ, మార్చి 10

హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళవారం పార్లమెంటు భవనంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. గవర్నర్‌గా పదవీ విరమణ చేసిన అనంతరం ఆయన తొలిసారి ప్రధానితో భేటీ అయ్యారు. 2014లో ఏర్పడిన మోదీ తొలి ప్రభుత్వంలో కార్మికశాఖ మంత్రిగా, అనంతరం హిమాచల్‌ప్రదేశ్, హరియాణాలకు గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ తన ఆత్మకథ ‘ప్రజల కథే నా ఆత్మకథ’ పుస్తకాన్ని ప్రధానికి అందజేశారు. అనంతరం దత్తాత్రేయ ఆరోగ్యం గురించి మోదీ వాకబు చేశారు.

# రూ.50 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. భవిష్యత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో లభిస్తున్న బీచ్‌శాండ్ మినరల్స్‌ను సమర్థంగా వినియోగించుకునేందుకు మూడు కీలకమైన ప్రాసెసింగ్ పార్క్‌లను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. శ్రీకాకుళంలో టైటానియం పార్క్ ఏర్పాటు చేసి, ఏటా 15 లక్షల టన్నులు ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు వివరించారు. అనకాపల్లి వద్ద రేర్ ఎర్త్ కారిడార్ ఏర్పాటు చేసి, అందులో ఏటా 25 వేల టన్నుల ఉత్పత్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకుంటామని చెప్పారు. మచిలీపట్నం వద్ద సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు వివరించారు. శ్రీకాకుళం నుంచి మచిలీపట్నం వరకు తీరప్రాంతంలో లభించే బీచ్‌శాండ్ మినరల్స్‌లో ఇల్మెనైట్, రూటైల్, జిర్కాన్, మోనజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి ఖనిజాలు ఉన్నాయని.. ఇవి పెయింట్, కాస్మెటిక్స్, ఔషధ పరిశ్రమ, ఏరో స్పేస్, రక్షణ రంగం, సిరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల తయారీ వంటి కీలక పరిశ్రమలకు అవసరమవుతాయని అధికారులు వెల్లడించారు. సమావేశంలో గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా, అదనపు సంచాలకులు శ్రీనివాసరావు, ఏపీఎండీసీ ఎండీ ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ విమానాశ్రయంగా ‘మధురై’

న్యూఢిల్లీ, మార్చి 10

అలాగే జల్ జీవన్ మిషన్ (జేజేఎం) అమలును మౌలిక సదుపాయాల కల్పన నుంచి సేవా పంపిణీ వరకు పునర్నిర్మించి, తిరిగి దిశానిర్దేశం చేయాలన్న జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రతిపాదనను కేంద్ర కేబినెట్ సమావేశం ఆమోదించింది. నిర్మాణాత్మక సంస్కరణలపై దృష్టి సారించి జేజేఎం పునర్నిర్మాణం కోసం, కేబినెట్ మొత్తం వ్యయాన్ని రూ. 8.69 లక్షల కోట్లకు పెంచడానికి ఆమోదం తెలిపింది, మొత్తం కేంద్ర సహాయం రూ. 3.59 లక్షల కోట్లు, 2019 ఆమోదించబడిన రూ. 2.08 లక్షల కోట్లు అంటే అదనపు కేంద్ర వాటా రూ. 1.51 లక్షల కోట్లు. అలాగే 2,905 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్పూర్ 4 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 1,569 కోట్లతో సైంథియా-పాకూర్ మధ్య నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి ఆమోదం చెప్పింది. 3,839 కోట్లతో బద్నావర్-థాండియా - తిమర్వాని 5 లైన్ల రహదారి నిర్మాణానికి ఆమోదం కూడా చెప్పింది. 3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే ఆరు లేన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

# నూతన సదరం ధ్రువపత్రాలు వెంటనే జారీ చేయాలి

● దివ్యాంగుల హక్కులు సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కిరణ్ రాజ్ బందెల



**అమరావతి, మార్చి 10**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సదరం పునర్మూల్యాంకన ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించి, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి దివ్యాంగుడికి నూతన పింఛన్లు మంజూరు చేయాలని దివ్యాంగుల హక్కులు సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కిరణ్ రాజ్ బందెల కోరారు. తొలగించబడిన దివ్యాంగుల పించన్లను వెంటనే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలన సమాఖ్య ప్రధాన కార్యనిర్వాహక అధికారి వాకాటి కరుణను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిరణ్ రాజ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ కాలం ముగిసే సమయానికి రాష్ట్రంలో సుమారు 8 లక్షల 25 వేల మంది దివ్యాంగులు అర్హత ఆధారంగా పింఛన్లు పొందుతున్నారని తెలిపారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆ సంఖ్య 7 లక్షల 78 వేల మందికి తగ్గిపోయిందని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పింఛన్ లబ్ధిదారుల సంఖ్య పెరగాల్సింది పోయి తగ్గడం ఆశ్చర్యకరమని అన్నారు. సదరం ధ్రువపత్రాల పునర్మూల్యాంకనలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని ఆయన తెలిపారు. దాదాపు 30 సంవత్సరాల క్రితం 90 శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులను ప్రస్తుతం 30 నుంచి 50 శాతం మధ్యకు తగ్గించి చూపుతున్న ఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. దీనివల్ల ఇటీవల వచ్చిన ఉద్యోగ ప్రకటనల్లో, ముఖ్యంగా మెగా డీఎస్సీ మరియు స్త్రీనిధి శాఖలో దివ్యాంగులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. అదేవిధంగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల ఏర్పాటు విషయంలో బ్యాంకుల ద్వారా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని, నిబంధనల్లో సడలింపులు కల్పించి అవగాహన శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి వసంత్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపుదాం

● పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
● సూర్యాంధ్ర ప్రగతి శకటాల ద్వారా జనజాగృతికి శ్రీకారం
● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మార్చి 10** సౌరశక్తి వినియోగంపై ప్రజలను ప్రోత్సహిస్తూ ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపుదామని.. పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సూర్యాంధ్ర ప్రగతి శకటాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈఎఫ్ఐ) – సూర్యాంధ్ర ప్రగతి రథ శకటాలను కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల నుంచి విముక్తి లభించడంతో పాటు పర్యావరణ హిత జీవితానికి ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో అమల్లో ఉన్న పీఎం సూర్యఘర్ – ముఫ్త్ బిజ్లీ యోజన పథకం ద్వారా 60 శాతం వరకు రాయితీతో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని విద్యుత్ వినియోగదారులు ఉత్పత్తిదారులుగా మారొచ్చన్నారు. ఇంటి అవసరాలకు ఉపయోగించుకోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మడం ద్వారా అదనపు ఆదాయం కూడా పొందవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ స్వయం సమృద్ధితో విద్యుత్ కొనుగోలుపై ఆధారపడాల్సిన అవసరం లేదన్నారు. ఇంటి యజమానులు, అపార్టుమెంట్లు, హౌసింగ్ సొసైటీలు, చిన్న, మధ్యతరహా వ్యాపారస్తులు, రైతులు పథకానికి అర్హులని వివరించారు. పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు ఎన్ఎస్ఈఎఫ్ఐ – సూర్యాంధ్ర ప్రగతి రథాల ద్వారా గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ రథం ద్వారా పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ వివరాలు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని, ఎన్ఎస్ఈఎఫ్ఐ సీఈవో సుబ్రహ్మణ్యం పులిపాక మార్గనిర్దేశనంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి సీహెచ్ ఉదయ్ తెలిపారు.

# అమృత భారత్ పథకం కింద రాయనపాడు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పూర్తి





**విజయవాడ, మార్చి 10**

దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో అమృత భారత్ పథకం కింద రాయనపాడు రైల్వే స్టేషన్ ఆధునీకరించే పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. సుమారు రూ. 19.90 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనుల ద్వారా ప్రయాణికులకు అనుకూలంగా అన్ని సౌకర్యాలతో స్టేషన్‌ను తీర్చిదిద్దారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపైన కొండపల్లి కళారూపాన్ని ప్రతిబింబించేలా స్టేషన్ భవనాన్ని అలంకరించారు. స్టేషన్ ముఖద్వారంపై కొండపల్లి కళాకారుల శైలిని ప్రతిబింబించే గోడచిత్రాలు, అలంకార రూపకల్పనలు ఏర్పాటు చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రయాణికుల సౌకర్యార్థం 192.93 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆధునిక వాతానుకూల నిరీక్షణ మందిరం, ఆధునిక మరుగుదొడ్లు, దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లతో కూడిన టికెట్ బుకింగ్ కార్యాలయం ఏర్పాటు చేశారు. దివ్యాంగుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్పర్శ ద్వారా గుర్తించే నేల పలకలు, ప్రమాణిత ర్యాంపులు, ప్రత్యేక నీటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. ప్లాట్‌ఫామ్ నంబర్ 1ను గ్రానైట్ రాళ్లతో పునర్నిర్మించారు. అదనంగా 340 మీటర్ల పొడవైన ప్లాట్‌ఫామ్ పైకప్పు నిర్మించారు. వాహనాల పార్కింగ్ సౌకర్యాలతో 1,657 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రాకపోకల ప్రదేశాన్ని అభివృద్ధి చేశారు. భద్రత మరియు సమాచార వ్యవస్థలను బలోపేతం చేస్తూ సీసీ కెమెరాలు, ఐదు వరుసల రైలు సమాచార ప్రదర్శన ఫలకాలు, బోగీ వివరాల ప్రదర్శన వ్యవస్థలను ఏర్పాటు చేశారు. రోజుకు సుమారు 12 రైళ్లు ఆగే రాయనపాడు రైల్వే స్టేషన్ ఆధునీకరణతో విజయవాడ పరిసర ప్రాంతాల్లో రైల్వే ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రైల్వే అధికారులు తెలిపారు.

# శ్రీరాముడు భారతీయుల గుండె చప్పుడు





● డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే
● నందికొట్కూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**నందికొట్కూరు, మార్చి 10** ధర్మానికి ప్రతిరూపమైన శ్రీరాముడు భారతీయుల గుండె చప్పుడని, రాముని పాత్ర మానవ సమాజ మనుగడకు దిక్సూచి అని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లువేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సి. హెచ్.వి. రాజారెడ్డి శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. మల్యాల భజన మండలి వెంకట రమణ ఆధ్వర్యంలో చేసిన భజన కార్యక్రమం జనరంజకంగా సాగినది. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారమండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బి.వెంకోజి రావు, కోశాధికారి ఏం సత్యనారాయణ రావు, అర్చకులు శ్రీధర్, జి వెంకట రమణయ్య, జి సరోజ, యం. జయగౌరి, జి కృష్ణారావు, భవాని కుమార్, పి.సాయి దీప, జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం కల్పించాలి

### దివ్యాంగుల హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కిరణ్ రాజ్ బందెల

**విజయవాడ, మార్చి 10**

విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ రాష్ట్ర నిర్వహణాధికారి అరుణ్ బాబును దివ్యాంగుల హక్కుల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కిరణ్ రాజ్ బందెల మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి వసంత్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ రాజ్ బందెల మాట్లాడుతూ, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలలో దివ్యాంగులకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలలో గృహ నిర్మాణం చేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అసంపూర్ణంగా మిగిలిపోయిన గృహ నిర్మాణ పనులు పూర్తి చేసుకునేందుకు అవసరమైన సమగ్ర ఆర్థిక సాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు దివ్యాంగులకు ఒక్క కొత్త ఇళ్ల స్థలం లేదా ఇల్లు కూడా కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి దివ్యాంగునికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా టిట్కో ద్వారా నిర్మిస్తున్న భారీ అపార్ట్‌మెంట్ సముదాయాలలో 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులకు ద్వి పడకగది గృహాలను కేటాయించి, అవి భూమి అంతస్తులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గృహ నిర్మాణ శాఖ కార్యాలయాల్లో దివ్యాంగుల రాకపోకలకు అనుకూలంగా ర్యాంపులు, వీల్‌చెయర్లు ఏర్పాటు చేయాలని కూడా వినతిపత్రం ద్వారా కోరారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులు



**బంగారుపాళ్యం, మార్చి 10**

బంగారుపాళ్యం మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ కత్తి శ్రీనివాసులు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ మొత్తాన్ని చూపించి విద్యార్థులకు పోలీస్ స్టేషన్ యొక్క గొప్పతనాన్ని వివరించారు. పోలీసులు యొక్క విధివిధానాలను మరియు చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీసులంటే అహర్నిశలు ప్రజల ధన,మాన,ప్రాణాలను కాపాడే వ్యక్తులని వివరించారు. పోలీసులంటే ఒకరు కూడా భయపడాల్సిన అవసరం లేదని,తప్పు చేసిన వాళ్ళు మాత్రమే భయపడాలని, పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐ ప్రసాద్,విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ ఆర్.ఎన్. జ్యోతినాథ్,ఇంచార్జ్ హిమగిరి, డైరెక్టర్ రవితేజ, ఉపాధ్యాయులు బేబీరాణి, ఉష,లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా యోగానంద్ ఏకగ్రీవ ఎన్నిక



**బంగారుపాళ్యం, మార్చి 10**

చిత్తూరు జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా బంగారుపాళ్యం ఉప రిజిస్ట్రార్ ఎం. యోగానంద్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం కోశాధికారిగా సీనియర్ సహాయకుడు విజయ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం బంగారుపాళ్యం ఉప రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ సంఘం ఆధ్వర్యంలో యోగానంద్‌ను ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు బుస్సా నాగరాజ గౌడ్ నాయకత్వంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ సంఘం గౌరవ అధ్యక్షుడు పద్మనాభ పిళ్లై, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ లాల్, కార్యదర్శి సురేష్, కోశాధికారి సుజాత, సభ్యులు ప్రసాద్, రాజా, చిన్నమ్మ, శివ పాల్గొన్నారు. అలాగే స్టాంప్ విక్రేతలు దినేష్, అభిరామ్, ఈశ్వర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

## ఇబ్రహీంపట్నం మండల సర్పంచ్‌లకు ఘన సన్మానం




**ఇబ్రహీంపట్నం, మార్చి 10**

ఇబ్రహీంపట్నంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పాలడుగు జ్యోత్స్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్‌ల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనున్న నేపథ్యంలో వారిని ఘనంగా సన్మానించారు. దుస్సాలువలు కప్పి ప్రత్యేక స్మారక ఫలకాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మనోజ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఉప మండల పరిషత్ అధ్యక్షులు బండి నాగమణి, బాణావత్ బాల నాగమ్మ, వివిధ గ్రామాల మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అబ్బాట్ నుంచి ఆధునిక డ్రగ్-ఎల్యూటింగ్ స్టెంట్

# 'జైయెన్స్ స్కైపాయింట్' భారతదేశంలో ప్రారంభం



**విజయవాడ, మార్చి 1ర్)**

ప్రపంచ ఆరోగ్య సంరక్షణ సంస్థ అయిన అబ్బాట్, భారతదేశంలో జైయెన్స్ స్కైపాయింట్ ను ప్రారంభించినట్లు ఈ రోజు ప్రకటించింది. ఇది అబ్బాట్ యొక్క ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయమైన జైయెన్స్ ఎవరోలిమస్ డ్రగ్-ఎల్యూటింగ్ కరోనరీ స్టెంట్ల కుటుంబంలో అత్యంత ఆధునిక తరం స్టెంట్. ఈ స్టెంట్ మరింత వశ్యతతో ఉండేలా రూపొందించబడింది మరియు గుండె ధమనులలో, ముఖ్యంగా పెద్ద రక్తనాళాలలో కూడా, వైద్యులు సులభంగా మార్గనిర్దేశం చేయగలిగే విధంగా ఉంటుంది. అదనంగా, క్లిష్టమైన గుండె అవరోధాలను చికిత్స చేయడానికి ఇది మరింత అనుకూలంగా ఉంటుంది. అయిన తుషార్ శర్మ అబ్బాట్ యొక్క భారతదేశం మరియు దక్షిణ ఆసియాలో వాస్క్యులర్ వ్యాపారానికి జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, "భారతదేశంలో జైయెన్స్ స్కైపాయింట్ ప్రారంభం గుండె సంబంధిత వ్యాధులకు చికిత్స చేసే వైద్యులకు ఒక ముఖ్యమైన పురోగతిని సూచిస్తుంది. భారతదేశంలో హృదయ సంబంధిత వ్యాధులు ఇప్పటికీ మరణాలకు ప్రధాన కారణాలలో ఒకటిగా ఉన్నాయి. ప్రస్తుతం అనేక మంది రోగులు పెరుగుతున్న హైపం టెన్షన్, మధుమేహం, కొలెస్ట్రాల్ మరియు జీవనశైలి సంబంధిత ప్రమాదాల కారణంగా చిన్న వయసులోనే తీవ్రమైన గుండె అవరోధాలను అభివృద్ధి చేస్తున్నారు. అందువల్ల వైద్యులు సురక్షితంగా క్లిష్ట ప్రాంతాలను చేరుకుని విభిన్న రకాల అవరోధాలను చికిత్స చేయగలిగే స్టెంట్లు అవసరం అవుతున్నాయి. జైయెన్స్ స్కైపాయింట్ ఖచ్చితత్వంతో మెరుగుదలలను అందిస్తూ దేశవ్యాప్తంగా అధునాతన గుండె చికిత్సలను అందించాలనే మా కట్టుబాటును మరింత బలపరుస్తుంది."

**భారతీయ రోగుల కోసం విస్తృత పరిమాణాల శ్రేణి**

అబ్బాట్ వైద్యులకు అత్యాధునిక డ్రగ్-ఎల్యూటింగ్ స్టెంట్ (డీఈఎస్) సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా జైయెన్స్ యొక్క కొత్త తరాల స్టెంట్లను పరిచయం చేసింది. ఈ ప్రారంభంతో జైయెన్స్ స్కైపాయింట్ జైయెన్స్ కుటుంబంలో ఇప్పటివరకు అందించిన వాటిలోనే అత్యంత విస్తృత పరిమాణాల శ్రేణిని అందిస్తోంది. దీని ద్వారా పొడవైన అవరోధాల చికిత్సకు సహా యం చేయడంతో పాటు ప్రతి విధానంలో అవసరమయ్యే స్టెంట్ల సంఖ్యను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ ప్లాట్‌ఫారమ్ 4.5 ఎఎ మరియు 5.0 ఎఎ వ్యాసాలు అనే కొత్త ఎంపికలను కూడా అందిస్తోంది. దీని వల్ల 5.25 ఎఎ వరకు ఉన్న రక్తనాళాలకు ఉపయోగించడానికి సూచించబడిన ఏకైక డీఈఎస్ గా ఇది నిలుస్తుంది. ఇది ముఖ్యంగా అవసరం, ఎందుకంటే వాస్తవ పరిస్థితుల్లో అనేక రోగులకు పెద్దవి లేదా భిన్న పరిమాణాల గుండె ధమనులు ఉండవచ్చు, వాటికి సరైన పరిమాణం గల స్టెంట్ అవసరం అవుతుంది.

**పొడవైన అవరోధాల కోసం ఒకే స్టెంట్ పరిష్కారం..**

అనేక మంది రోగులకు గుండె ధమనుల్లో పొడవైన అవరోధాల చికిత్స అవసరం అవుతుంది. సంప్రదాయంగా కార్డియాలజిస్టులు రెండు లేదా అంతకంటే ఎక్కువ ఒకదానిపై ఒకటి ఉండే స్టెంట్లను ఉపయోగించేవారు, దీనివల్ల చికిత్సా ప్రక్రియ మరింత క్లిష్టంగా మారేది. జైయెన్స్ స్కైపాయింట్ తో వైద్యులకు 48 ఎఎ ఒకే స్టెంట్ ఉపయోగించే అవకాశం లభిస్తుంది --- ఇది ఇప్పటివరకు ఉన్న జైయెన్స్ స్టెంట్లలోనే అత్యంత పొడవైనది. దీని వల్ల పొడవైన అవరోధాలను ఒకే స్టెంట్‌తో చికిత్స చేయవచ్చు. ఫలితంగా చికిత్స సమయం, కిరణాల ప్రభావం మరియు రోగులకు ఉపయోగించే కాన్ట్రాస్ట్ డై పరిమాణం తగ్గే అవకాశం ఉంటుంది. సులభమైన నావిగేషన్ కోసం మెరుగైన రూపకల్పన జైయెన్స్ స్కైపాయింట్ గుండె ధమనులలో మరింత సులభంగా కదలడానికి రూపొందించబడింది. ఇందులో సన్నని మరియు మృదువైన డెలివరీ వ్యవస్థ ఉంది, ఇది వైద్యులు స్టెంట్‌ను సన్నని లేదా వంకర మార్గాల ద్వారా మరింత నియంత్రణతో ముందుకు తీసుకెళ్లడానికి సహాయపడుతుంది. ఈ మెరుగుదలల వల్ల క్లిష్టమైన అవరోధాలను చేరుకోవడం సులభమవుతుంది మరియు క్లిష్టమైన పరిస్థితులలో కూడా విశ్వసనీయ పనితీరును అందిస్తుంది.

**గుండె యొక్క అత్యంత కీలక ధమనుల్లో ఒకదానికి చికిత్స...**

జైయెన్స్ స్కైపాయింట్ లో ఎడమ ప్రధాన కరోనరీ ధమని కోసం కూడా సూచన ఉంది, దీని వల్ల గుండె ధమనులలో అత్యంత కీలక భాగాల్లో ఒకదాన్ని చికిత్స చేయడానికి వైద్యులకు మరిన్ని ఎంపికలు లభిస్తాయి. ఎడమ ప్రధాన కరోనరీ ధమని గుండెలో అత్యంత ముఖ్యమైన రక్తనాళాలలో ఒకటి. ఇది గుండె యొక్క పెద్ద భాగానికి రక్తాన్ని సరఫరా చేస్తుంది. ఈ ధమనిలో అవరోధం ఏర్పడితే అది అత్యంత ప్రమాదకరంగా ఉంటుంది, ఎందుకంటే అది గుండె యొక్క మరిన్ని రెండు ప్రధాన శాఖలను ప్రభావితం చేస్తుంది. సంప్రదాయంగా, ఈ పరిస్థితి క్లిష్టత కారణంగా దీనికి చికిత్స చేయడానికి కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ (క్యాబిజి) శస్త్రచికిత్స అవసరమయ్యేది. అయితే, జైయెన్స్ స్కైపాయింట్ వంటి అభివృద్ధులతో ఇప్పుడు ఎంపిక చేసిన కొన్ని రోగులలో స్టెంట్ల ద్వారా చికిత్స చేయడం కూడా ఒక సాధ్యమైన ప్రత్యామ్నాయంగా మారింది. జైయెన్స్ స్కైపాయింట్ స్థిరంగా స్థాపించబడిన జైయెన్స్ ప్లాట్‌ఫారమ్ ఆధారంగా రూపొందించబడింది, ఇది ప్రపం చంలో అత్యంత విస్తృతంగా అధ్యయనం చేయబడిన డ్రగ్-ఎల్యూటింగ్ స్టెంట్ (డీఈఎస్) వ్యవస్థల్లో ఒకటి. దీనికి అనేక సంవత్సరాల క్లినికల్ ఆధారాలు మద్దతుగా ఉన్నాయి, అందులో 120 కంటే ఎక్కువ క్లినికల్ ట్రయల్స్ మరియు 10 సంవత్సరాల క్లినికల్ డేటా ఉన్నాయి. పంచవ్యాప్తంగా ఇప్పటివరకు 20 మిలియన్లకు పైగా జైయెన్స్ స్టెంట్లు రోగుల్లో అమర్చబడ్డాయి. ఈ స్టెంట్‌కు అబ్బాట్ యొక్క స్వంత ఫ్లోరోపాలిమర్ కోటింగ్ మరియు పరీక్షించబడిన కోబాల్ట్-క్రోమియం నిర్మాణం మద్దతుగా ఉన్నాయి, ఇవి భద్రత మరియు దీర్ఘకాలిక ఫలితాల పరంగా విశ్వసనీయమైన చరిత్రను కొనసాగిస్తున్నాయి. చివరికి, వైద్యులకు మరిన్ని చికిత్సా ఎంపికలను అందించడం మరియు రోగులకు ఎక్కువ విశ్వాసాన్ని కల్పించడం – దీర్ఘకాలిక గుండె ఆరోగ్యాన్ని మద్దతు ఇవ్వడం మరియు ప్రజలు మరింత ఆరోగ్యకరమైన, సంపూర్ణ జీవితాన్ని కొనసాగించడానికి సహాయపడడం – ఇదే ప్రధాన లక్ష్యం.

### తిరుపతిలోకి ప్రవేశించిన

# ఒబెన్ ఎలక్ట్రిక్, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగుకు చేరిన షోరూములు





**తిరుపతి, మార్చి 10**

భారతదేశంలో ఆర్‌డీ ఆధారిత ప్రముఖ స్వదేశీ ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్ తయారీదారు ఒబెన్ ఎలక్ట్రిక్ రేణిగుంట రోడ్డు తిరుపతిలో మొదటి షోరూమ్ ప్రారంభించి ఆంధ్రప్ర దేశ్‌లో తన ఉనికిని విస్తరించింది. అంకితభావంతో కూడిన ఒబెన్ కేర్ సర్వీస్ సెంటర్ తోడ్పాటుతో ఈ కొత్త షోరూమ్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో అధిక పనితీరుతో కూడిన ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్స్ కోరుకునే రైడర్లకు అందుబాటు పెంచడంతో పాటు విశ్వసనీయమైన ఆఫ్టర్ సేల్స్ సపోర్టు కూడా అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒబెన్ ఎలక్ట్రిక్ 4వ రిటైల్ ఉనికికి సూచిక తిరుపతి షోరూ. విశాఖపట్నం, గుంటూరు, విజయవాడలో ఇప్పటికే షోరూముల ఎన్నాయి. ఈ బ్రాండ్ ఈ సంవత్సరం చివరి నాటికి రాష్ట్రంలో తన ఉనికిని 15 షోరూమ్‌లకు విస్తరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం కంపెనీ జాతీయస్థాయిలో హైదరాబాద్, పుణే, ఢిల్లీ, కొచ్చి, బెంగళూరు సహా 85ం నగరాల్లో 100 షోరూమ్‌లకు విస్తరించింది. విస్తృత వ్యూహంలో భాగంగా రాబోయే రెండు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా 500లకు పైగా షోరూమ్‌లు, సేవా కేంద్రాలు స్థాపించబోతోంది. పనితీరు, విశ్వసనీయత, భద్రతను కోరుకునే ఆధునిక భారతీయ రైడర్ల కోసం రూపొందించిన ఒబెన్ ఎలక్ట్రిక్ తదుపరి తరం కమ్యూటర్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్, ఇటీవల ఆవిష్కరించిన రోర్ ఈ జెడ్ సిగ్మా బలమైన మార్కెట్ ఆసక్తి ఈ విస్తరణకు దోహదపడుతోంది. ఈ ప్రారంబ ోత్సవ సందర్భంగా ఒబెన్ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకురాలు, సీఈఓ మధుమిత అగ్రవాల్ మాట్లాడుతూ, "వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌ను తిరుపతి సూచిస్తుంది, ఇక్కడ రైడర్లు పనితీరు, సాంకేతికత, దీర్ఘకాలిక విశ్వసనీయతను అందించే రవాణా పరిష్కారాల కోసం ఎక్కువగా చూస్తున్నారు. నగరంలో మా మొదటి షోరూమ్ ప్రారంభంతో ఒబెన్ ఆర్ అండ్ డీ -ఆధారిత మోటార్ సైకిళ్లను కస్టమర్లు ప్రత్యక్షంగా తెలుసుకునేలా మేము సులభతరం చేస్తున్నాము. లక్ట్రిక్ మొబిలిటీ సామర్థ్యం, స్థిరత్వంతో మోటార్‌సైకిల్ పనితీరు అందించేలా రోర్ ఈ జెడ్ సిగ్మా రూపొందించబడింది. మేము మా ప్రయాణాన్ని విస్తరిస్తున్నప్పుడు భారతదేశం అంతటా ఎక్కువ మంది రైడర్లు బలమైన సేవ, యాజమాన్య వ్యవస్థ తోడ్పాటుతో అధిక-పనితీరు గల ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాము" అన్నారు.

### కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల

# పురుషుల హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం





- **లీగ్ దశకు చేరుకున్న కేబీఎన్, పీబీ సిద్ధార్థ, విజయా బీపీడ్, ఎల్‌హెచ్‌ఆర్ కళాశాలలు**

**విజయవాడ స్పోర్ట్స్, మార్చి 10**

కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల హ్యాండ్‌బాల్ టోర్నమెంట్ మంగళవారం నాడు ఎన్‌టీఆర్ జిల్లాలోని విజయవాడ రూరల్ మండలం నున్నలో ఉన్న వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (వీజీటీఎన్) ప్రాంగణంలోని విజయా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరుగనున్న ఈ టోర్నమెంట్‌ను నాకౌట్-కమ్-లీగ్ విధానంలో నిర్వహిస్తున్నారు. కృష్ణా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న వివిధ కళాశాలల జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. వీజీటీఎన్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ నరెడ్ల సత్యనారాయణ రెడ్డి టోర్నమె ంట్ను ప్రారంభించి, వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ పోటీలను విజయవంతం చేయాలని వారికి సూచించారు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొం దించడం, హ్యాండ్‌బాల్‌లో తమ ప్రతిభను ప్రదర్శిం చేందుకు వేదిక కల్పించడం ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయా బీపీడ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి ఉదయ్ కుమార్, కృష్ణా యూనివర్సిటీ సెలెక్షన్ కమిటీ సభ్యులు మేజర్ మన్నె స్వామి, డి హేమచంద్ర రావు, వికాస్ బీపీడ్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్, విజయా బీపీడ్ కళాశాల లెక్చరర్లు డి రత్న బాబు, జి విజయ్ తదిత రులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో కేబీఎన్ కళాశాల, విజయవాడ; పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, విజయవాడ; విజయా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, నున్న; మరియు లక్ష్మిరెడ్డి హనిమిరెడ్డి (ఎల్‌హెచ్‌ఆర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం జట్లు లీగ్ దశకు చేరుకున్నాయి. నాకౌట్ మ్యాచ్‌లలో ఆతిథ్య జట్టు విజయా బీపీడ్ కళాశాల, విజయవాడలోని ఆంధ్ర లోయె ాలా కళాశాలను 17-4 తేడాతో ఓడించింది. అలాగే మైలవరం ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నున్నలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌ను 14-3 తేడాతో ఓడించి లీగ్ దశకు చేరుకుంది. లీగ్ మ్యాచ్‌లలో కేబీఎన్ కళాశాల, విజయా బీపీడ్ కళాశా లపై 20-7 తేడాతో విజయం సాధించగా, ఎల్‌హెచ్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీబీ సిద్ధార్థ కళాశాలపై 21-3 తేడాతో గెలిచింది. మిగిలిన లీగ్ మ్యాచ్‌లు మరి యు ముగింపు కార్యక్రమం మార్చి 11న నిర్వహించ నున్నట్లు ప్రిన్సిపాల్ బీ ఉదయ్ కుమార్ తెలిపారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



# ట్రంప్, నెతన్యాహు దురహంకారం-మోడీ మౌనం

**ట్రంప్ సామ్రాజ్యవాద దురహంకారంతో, నెతన్యాహు జాత్యహంకారంతో ఇరాన్‌పై అత్యంత పాశవిక దాడి చేస్తున్నారు. అకస్మాత్తుగా ఫిబ్రవరి 28 తెల్లవారుజామున ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక నగరాలపై అమెరికా-ఇజ్రాయిల్ ఏకకాలంలో బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ సుప్రీం నేతతో పాటు, ఆ దేశానికి చెందిన 40 మంది పాలనా, అధికార యంత్రాంగంలోని కీలక వ్యక్తులను తొలిరోజే హత్య చేశాయి. విద్యార్థినుల పాఠశాలపై బాంబుల దాడి చేసి 160 మంది చిన్నారులను బలితీసుకున్నాయి. విశాఖపట్నంలో జరిగిన ఐ.ఎఫ్.ఆర్ కి వచ్చి వెనక్కు వెళ్తున్న ఇరాన్ నౌకపై అమెరికా దాడి చేసి 100 మంది సైనికులను శ్రీలంక సముద్ర జలాల్లో హత్యగావించింది. ఇప్పటికే సుమారు 1300 మందికి పైగా ఇరాన్ పౌరులు ప్రాణాలు కోల్పోగా, వేల సంఖ్యలో గాయలపాలయ్యారు. కోట్ల విలువైన ఆస్తులు ధ్వంసమైపోతున్నాయి. ఈ దాడులు సెప్టెంబర్ వరకు కొనసాగుతాయని ట్రంప్, ఇరాన్ కొత్త నేతలనందరిని మట్టుపెడతామని నెతన్యాహు యుద్ధోన్మాదంతో ప్రకటనలు చేస్తున్నారు. ఆధునిక చరిత్రలో గత ఫిబ్రవరి నెల అత్యంత విషాదకరమైంది. 3వ తేదీ తెల్లవారుజామున అమెరికా సైన్యం వెనిజులా అధ్యక్ష భవనంలోకి జొరబడి నిద్రిస్తున్న ఆ దేశ అధ్యక్షుడిని భార్యతో సహా కిడ్నాప్ చేసి, బంధించింది. 28 తెల్లవారుజామున 80 సంవత్సరాలకు పైబడిన ఇరాన్ సుప్రీం నేతతో పాటు ఆయన కుటుంబ సభ్యులను హత్య చేసింది.**

ఈ రెండు సంఘటనల మధ్యలో ఇజ్రాయిల్ ఇరాన్‌పై 12 రోజులు యుద్ధం చేసింది. ఆ యుద్ధాన్ని ఇరాన్ ప్రతిఘటించడంతో అమెరికా రంగ ప్రవేశం చేసి బాంబుల వర్షం కురిపించి యుద్ధాన్ని ముగించినట్లు ప్రకటించింది. ఒమెన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న చర్చలు పరిష్కారం దిశగా సాగుతున్నాయని సామ్రాజ్యవాద మీడియా ద్వారా ప్రపంచాన్ని, ముఖ్యంగా ఇరాన్ ప్రజలను నమ్మించి ట్రంప్, నెతన్యాహు దొంగ దెబ్బ తీశారు. వెనిజులా, ఇజ్రాయిల్ ఆయిల్ వనరులను కొల్లగొట్టి ప్రపంచ ఆధిపత్యాన్ని సాధించాలని అమెరికా, పాలస్తీనాలో సాగిస్తున్న జాత్యహంకార ఉన్మాదాన్ని ప్రపంచమంతటికి విస్తరింప చేసేందుకు ఇజ్రాయిల్ ఈ దాడులకు తెగబడ్డాయి. ఇరాన్‌పై ట్రంప్ చేస్తున్న దాడులను అత్యధిక మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారు. సి.ఎన్.ఎన్ పోల్, రాయిటర్స్/ఇప్సోస్, ది వాషింగ్టన్ పోస్ట్ నిర్వహించిన పోల్‌లో 60 శాతం మంది ట్రంప్ చర్యను వ్యతిరేకించారు. ట్రంప్‌నకు తప్పుడు ప్రాధాన్యతలు ఉన్నాయని 68 శాతం మంది అమెరికన్లు అంటున్నారు. డెమోక్రాట్లతో పాటు రిపబ్లికన్లు వ్యతిరేకిస్తున్నారు. మన కేంద్ర ప్రభుత్వం మాత్రం మౌనం పాటిస్తున్నది. వెనిజులా, ఇరాన్ మన దేశానికి చిరకాల మిత్రదేశాలు, మనకు అవసరమైన ముడి చమురులో అత్యధికం ఈ దేశాల నుండే సరఫరా అవుతుంది. అలాంటి దేశాలపై జరుగుతున్న ఈ క్రూర దాడులను కనీసం ఖండించలేకపోవడానికి...అమెరికా, ఇజ్రాయిల్ నేతలతో దేశ పాలకులకు వున్న కార్పొరేట్ అనుకూల, మతతత్వ అనుబంధం ప్రధాన కారణం. ట్రంప్ అధికారంలోకి వచ్చే నాటికి అమెరికా ఆర్థిక సంక్షోభంలో వుంది. 2021లో 6.2 శాతం వున్న ఆర్థికాభివృద్ధి 2025లో 2 శాతానికి చేరుకోవడం కష్టంగా మారింది. ఇదే కాలంలో పారిశ్రామిక ఉత్పత్తి 4.4 శాతం నుండి 0.3 శాతానికి పడిపోయింది. అభివృద్ధి లేకపోవడంతో ఆ దేశం అప్పుల్లో కూరుకుపోయింది. 2020లో 593 బిలియన్ డాలర్లుగా వున్న లోటు 2024 నాటికి 1,185 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచంలో అతి పెద్ద రుణగ్రస్త దేశంగా మారింది. ఈ సంక్షోభం నుండి బయటపడడానికి తన సైనిక బలగం, డాలర్ పెత్తనాన్ని ప్రపంచంపై రుద్దుతోంది. అయితే ఇటీవల అనేక దేశాలు అమెరికాను పక్కనబెట్టి తమ మధ్య వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడంతో పాటు, ఉమ్మడి కరెన్సీని సృష్టించుకుంటుండంతో బెంబేలెత్తి పోయింది. షాంఘై కూటమిలోని సభ్య దేశాల ఐక్యతను సహించలేక పోతోంది. సుంకాల పెంపు, ఆర్థిక ఆంక్షలను విధించడంతో పాటు ప్రపంచ న్యాయ సూత్రాలను, ఐక్యరాజ్యసమితిని బేఖాతరు చేస్తోంది. తానే సృష్టించుకున్న డబ్ల్యుటివో ను బహిష్కరించింది. నాడు హిట్లర్ లాగే నేడు ట్రంపు సామ్రాజ్యవాద దురాక్రమణకు సిద్ధమయ్యాడు. ఇరాన్, లెబనాన్, వెనిజులా, క్యూబా, మెక్సికో, నికరాగువా, పనామా, కొలంబియా, కెనడా, గ్రీన్‌లాండ్ ఇలా 11 దేశాలపై యుద్ధానికి కాలు దువ్వుతున్నాడు. ఇప్పటికే పాలస్తీనాలో గాజాను సర్వనాశనం చేసి, వేలాది చిన్నారుల, ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న జాత్యహంకారి నెతన్యాహును తోడు చేసుకుని ఇరాన్‌పై విరుచుకుపడుతున్నాడు. గత మూడున్నర దశాబ్దాలుగా పశ్చిమాసియా దేశాల మధ్య చిచ్చు రగిల్చి లాభపడిన అమెరికా నేడు ప్రత్యక్షంగా ఆయా దేశాల్లో జొరబడాలని చూస్తున్నది. మొదట ఇరాన్-ఇరాక్ మధ్య ఆ తర్వాత ఇరాక్-కువైట్ ల మధ్య ఘర్షణలను సృష్టించింది. ఇరాక్‌లో జీవ రసాయన ఆయుధాలు వున్నాయంటూ ఆ దేశ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను ఉరితీసింది. ఇప్పుడు ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు వున్నాయని యుద్ధం చేస్తున్నది. ట్రంప్, నెతన్యాహు లను ఆయా దేశాల ప్రజలు ఈసడించుకుంటున్నా, న్యాయస్థానాలు తీర్పులు ఇస్తున్నా మన కేంద్ర ప్రభుత్వం మాత్రం నిస్సిగ్గుగా వారిని బలపరుస్తున్నది. 'ఆపరేషన్ సిందూర్' మొదలు సుంకాల వరకు అనేక రకాలుగా మన దేశాన్ని అగౌరవపరుస్తూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను, విధానాలను ప్రధాని మోడీ ప్రతిఘటించకపోగా లొంగిపోయి గులాంగిరి చేస్తున్నారు. 'మై డియర్ ఫ్రెండ్' అంటూ ట్రంప్ కౌగిలిలో గతంలో పులకరించిపోయారు. తాజాగా ఇజ్రాయిల్‌ను ఫాదర్ లాండ్ అంటూ నెతన్యాహును ఆలింగనం చేసుకుని మురిసిపోతున్నారు. సార్వభౌమత్వ దేశాలపై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దురాగతాలకు పరోక్షంగా బలపరుస్తున్నారు. ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి మన దేశానికి చిరకాలంగా మిత్ర దేశంగా వున్న రష్యా నుండి చమురును కొనుగోలు చేయడం నిలిపివేశారు. ఇంత కాలం మన దేశానికి అవసరమైన చమురులో 20 శాతానికి పైగా ఇరాన్ నుండి ఏ ఆటంకం లేకుండా సరఫరా అవుతుంది. అలాంటి దేశంపై జరుగుతున్న నరమేధాన్ని మన దేశం ఖండించకపోవడం అన్యాయం. రష్యా నుండి చమురు దిగుమతికి సైతం అమెరికా అధ్యక్షుడు అనుమతించినట్టుగా వార్తలు రావడం సార్వభౌమత్వ దేశానికి సిగ్గుచేటు. రాష్ట్రంలోని టిడిపి, వైసిపి పార్టీలు కూడా మౌనం పాటిస్తున్నాయి. అమెరికాను చూసి కేంద్రం, కేంద్రాన్ని చూసి మన రాష్ట్ర పాలక, ప్రతిపక్ష పార్టీలు భయపడి విధానాలను, కనీస నైతికతను గాలికి వొదలేస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న నరమేధాన్ని మతోన్మాదంతో ఆర్‌ఎస్‌ఎస్ దాని అనుబంధ సంస్థలు వివిధ మాధ్యమాల ద్వారా బలపరుస్తున్నాయి.



## తుంబకుప్పం స్వర్ణ గ్రామ సచివాలయాన్ని సందర్శించిన టీడీపీ మండల అధ్యక్షుడు ధరణి ప్రసాద్

**బంగారుపాలెం, మార్చి 10**

బంగారుపాళ్యం మండలం తుంబకుప్పం స్వర్ణ గ్రామ సచివాలయాన్ని మంగళవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్.పి. ధరణి ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో ప్రభుత్వ సిబ్బంది పనితీరును పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవల గురించి ప్రజలు, రైతులను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలతో కార్యాలయానికి వచ్చే రైతులు, మహిళలకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా సర్పంచ్ సంఘం అధ్యక్షుడు కోక ప్రకాష్ నాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, జిల్లా పార్టీ కార్యదర్శి రవి, క్లస్టర్ ఇంచార్జ్ రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ హరిప్రసాద్, మాజీ తెలుగు యువత అధ్యక్షుడు గిరిబాబు, రాధాకృష్ణ నాయుడు, సూరి నాయుడు, దొరబాబు, జిల్లా ప్రసాద్, రాజమాణిక్యం, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం

### ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మార్చి 10**

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద జిల్లాలో ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 29వ తేదీ వరకు 8వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా నిర్వహించే గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో పశుసంవర్ధక శాఖ అధికారు లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 1,93,050 పశువులకు టీకాలు వేయాలనే లక్ష్యంతో 34 బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఒక్కో బృందంలో ఒక పశువైద్యుడు, ఒక పారా వెటర్నరీ సిబ్బంది, ఒక పశుసంవర్ధక సహాయకుడు ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్న విషయాన్ని వివరించాలని.. వ్యాధి లక్షణాలు, వ్యాధి వల్ల కలిగే నష్టాలు, వ్యాధి నిరోధక టీకాల వల్ల కలిగే లాభాలను వివరించాలని సూచించారు. నాలుగు నెలల వయసు దాటిన ప్రతి ఆవు లేదా గేదె జాతి పశువులకు తప్పనిసరిగా టీకా వేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గన్నవరం నారాయణ పాఠశాల నందు సైబర్ భద్రతపై అవగాహన సదస్సు




**గన్నవరం, మార్చి 10**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, నేటి డిజిటల్ యుగములో విద్యార్థులు ఇంటర్నెట్ సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణ పాఠశాలలో నిర్వహించిన సైబర్ అవగాహన సదస్సులో నిపుణులు పిలుపునిచ్చారు. పాఠశాల యజమాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ విభాగం అధికారులు శ్రీధర్ గన్నవరం ఎస్ఐ ప్రశాంతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు మరియు ఫోటోలు పంచుకోకూడదని విద్యార్థులకు తెలియజేశారు. బ్యాంకింగ్ వివరాలు మరియు పాస్వర్డ్ ఎవరికీ తెలియజేయకూడదని, బలమైన పాస్వర్డ్ ఏవిధంగా ఏర్పాటు చేసుకోవాలో విద్యార్థులకు తెలియజేశారు. ఆన్లైన్లో ఎవరైనా వేధింపులకు గురి చేస్తే భయపడకుండా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అవసరమైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 నంబర్ కి ఫిర్యాదు చేయమన్నారు. ఆన్లైన్ గేమ్స్ ఆడే సమయంలో వచ్చే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. సాంకేతికతను అంది పుచ్చుకోవడం ఎంత అవసరమో దానివల్ల కలిగే ప్రమాదాల పట్ల అవగా హన కలిగి ఉండటం అంతకంటే ముఖ్యం అని సబ్ ఇన్స్పెక్టర్స్ శ్రీధర్ , ప్రశాంతి తెలియజేశారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మస్తాన్ భాషా, ఏ.జీ. ఎం సత్తిరెడ్డి , అకాడమిక్ డీన్ నవీన, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు , ఘట్టాలు అంశంపై గెస్ట్ లెక్చర్



**మైలవరం, మార్చి 10**

డాక్టర్ లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం " ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు , ఘట్టాలు 1937 -56 " అనే అంశం పైన అతిథి ఉపన్యాసము ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి ప్రారంభించగా, చరిత్ర విభాగం నిర్వహించారు.ఈ కార్యక్రమం కు రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు జి. సుజాత మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులోని సంఘటనలను ముఖ్యంగా 1937 శ్రీ బాగ్ ఒప్పందం , అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మ త్యాగాన్ని కొనియాడారు. నాటి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి రంగారావు , చరిత్ర అధ్యాపకులు డి. శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీనివాసరావు జోలికి వస్తే ఊరుకునేది లేదు

● ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ



**విజయవాడ, మార్చి 10** తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు నెమలివేణుగోపాల స్వామి ఆలయంలో విజయవాడ ఎంపీకేశినేని శివనాథ్ చిన్ని త న అనుచరులతో ఎమ్మెల్యే పైఅనుచిత ప్రవర్తన సరిగా లేదని ఎంపీ తన ప్రవర్తనమార్చుకోకపోతే ఊరుకునే ప్రసక్తి లేదని ఎమ్మార్పీఎస్జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగఅన్నారు. ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు విజయవాడ రూరల్‌మండలం ఉన్న గ్రామంలో మీడియా సమావేశంజరిగింది ఈ సందర్భంగా మాటా డుతూ విజయవాడపార్లమెంట్ పరిధిలో ఏడు నియోజక వర్గాలు ఉండగారిజర్వుడ్ స్థానం అయినా తిరువూరు నియోజకవర్గంఎమ్మెల్యే కొడుకుపూడి శ్రీనివాసరావు పట్ల ఎంపీ పేరుసరిగా లేదని ఎమ్మెల్యే దళితుడని ఎంపీ అలాప్రవర్తించడం మానుకోవాలని ఎమ్మెల్యే కి రాజ్యాంగంకల్పించిన హక్కులను అడ్డుకోవాలని చూస్తే కేశినేని శివనాధుని ఎమ్మార్పీఎస్ చూస్తూ ఊరుకోదని ఎంపీ ఎమ్మెల్యేకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నూకపోగు ఏసు మాదిగ గన్నవరం నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జి మంద వేణు మాదిగ విజయవాడ రూరల్ మండలం పూర్తిగడ్డ దేవదాసు మాదిగ మండల నాయకుడు కోంద్రు మోహన్ దాస్ మాదిగ నున్న గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ప్రత్తిపాటి ఎమ్మెల్యే శ్రీనివాసరావు జోలికి వస్తే ఊరుకునేది లేదు ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర రావు మాదిగ తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని తన అనుచరులతో ఎమ్మెల్యే పై అనుచిత ప్రవర్తన సరిగా లేదని ఎంపీ తన ప్రవర్తన మార్చుకోకపోతే ఊరుకునే ప్రసక్తి లేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండలం ఉన్న గ్రామంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉండగా రిజర్వుడ్ స్థానం అయినా తిరువూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొడుకుపూడి శ్రీనివాసరావు పట్ల ఎంపీ పేరు సరిగా లేదని ఎమ్మెల్యే దళితుడని ఎంపీ అలా ప్రవర్తించడం మానుకోవాలని ఎమ్మెల్యే కి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకోవాలని చూస్తే కేశినేని శివనాధుని ఎమ్మార్పీఎస్ చూస్తూ ఊరుకోదని ఎంపీ ఎమ్మెల్యేకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నూకపోగు ఏసు మాదిగ గన్నవరం నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జి మంద వేణు మాదిగ విజయవాడ రూరల్ మండలం పూర్తిగడ్డ దేవదాసు మాదిగ మండల నాయకుడు కోంద్రు మోహన్ దాస్ మాదిగ నున్న గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ప్రత్తిపాటి బుచ్చయ్య, మాదిగ ప్రభాకర్, మాదిగ నల్లమోతు, కిషోర్ మాదిగ మొదలగువారు పాల్గొన్నారు. బుచ్చయ్య మాదిగ ప్రభాకర్ మాదిగ నల్లమోతు కిషోర్ మాదిగ మొదలగువారు పాల్గొన్నారు ఎమ్మెల్యే శ్రీనివాసరావు జోలికి వస్తే ఊరుకునేది లేదు. ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర రావు మాదిగ తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని తన అనుచరులతో దాడి చేయించడం సరికాదని ఎంపీ తన ప్రవర్తన మార్చుకోకపోతే ఊరుకునే ప్రసక్తి లేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వ రరావు మాదిగ అన్నారు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో మీడియా సమావే శం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ విజ యవాడ పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవ ర్గాలు ఉండగా రిజర్వుడ్ స్థానం అయినా తిరువూరు నియోజ కవర్గం ఎమ్మెల్యే కొడుకుపూడి శ్రీనివాసరావు దళితుడ ని ఎంపీ తను ఇష్టానుసారంగాప్రవర్తించడం, మానుకో వాలని ఎమ్మెల్యే కి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకోవాలని చూస్తే కేశినేని శివనాధుని ఎమ్మార్పీఎస్ చూస్తూ ఊరుకోదని ఎంపీ ఎమ్మెల్యేకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నూకపోగు ఏసు మాదిగ గన్నవరం నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జి మంద వేణు మాదిగ విజయవాడ రూరల్ మండలం పూర్తిగడ్డ దేవదాసు, మాదిగ మండల నాయకుడు కోంద్రు మో హన్ దాస్, మాదిగ నున్న గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షు లు ప్రత్తిపాటి బుచ్చయ్య, మాదిగ ప్రభాకర్, మాదిగ నల్లమోతు కిషోర్, మాదిగ మొదలగువారు పాల్గొన్నారు.

### రాజా పబ్లిక్ స్కూల్ మహిళా జూనియర్ కళాశాల

# నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గోకవరం , మార్చి 10**

తూర్పుగోదావరి జిల్లాలోని మండల కేంద్రం గోకవరంలోని రాజా పబ్లిక్ స్కూల్ యాజమాన్యం త్వరలో ప్రారంభించబోయే మహిళా జూనియర్ కళాశాల నూతన భవనాన్ని మంగళవారం జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. అనంతరం రాజా పబ్లిక్ స్కూల్ 46వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.కేవలం రెండు గదులతో ప్రారంభమైన స్కూలులో నేడు 1500 మంది విద్యార్థులు చదుకుంటున్నారంటే చైర్మన్ సూర్యప్రకాశరావు కార్యదక్షతే కారణమని, గ్రామీణ ప్రాంతంలో లాభనష్టాలు లేని విధానంలో సామాన్యకుటుంబాల వారికి అందుబాటులో తక్కువ ఫీజులతో విద్యాసంస్థను క్రమశిక్షణతో నడపటం చైర్మన్ సూర్యప్రకాశరావుకే సాధ్యమైందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.కేవలం 11మంది విద్యార్థులతో 1980లో ప్రారంభించిన రాజా పబ్లిక్ 46వ వార్షికోత్సవం జరుపుకోవడం వెనుక గ్రామంలోని పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం మరువలేనిదని,విద్యార్థుల క్రమశిక్షణ, అభివృద్ధే లక్ష్యంగా విద్యాసంస్థను నడుపుచున్నామని ,విద్యాస ంస్థలో 60 మంది టీచర్లు,20మంది డ్రైవర్లు,ఇతర




సిబ్బందితో సుమారు 100 మందికి ఉపాధి కల్పిస్తున్నామని చైర్మన్ సూర్యప్రకాశరావు తెలిపారు.గత మూడేళ్ళుగా పదవతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించింది రాజా పబ్లిక్ స్కూల్ విద్యార్థులేనని ఆయన చెప్పారు.త్వరలో ప్రారంభించబో యే మహిళా జూనియర్ కళాశాలను ఇదే క్రమశిక్షణతో నడిపి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని చైర్మన్ సూర్యప్ర కాశరావు తెలిపారు.ఈ కార్యక్రమాలలో జగ్గంపేట ఏఎంసీ చైర్మన్ అడపా భరత్ కుమార్,మాజీ జెడ్పీటీసీ పాలూరి బోసుబాబు,మంగరాతి రాము,దాసరి తమ్మన్న దొర,వరసాల ప్రసాద్, సర్పంచ్ కొమరం శ్రావణి, మండిగ గంగాధర్, రాజా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ , కరస్పాండెంట్ రమానాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన యార్లగడ్డ



**గన్నవరం, మార్చి 10**

జాతిపిత మహాత్మా గాంధీ నివసించిన సబర్మతి ఆశ్రమాన్ని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోమవారం సందర్శించారు. గుజరాత్లోని అహ్మదాబాద్ పట్టణానికి సమీపంలో సబర్మతి నది ఒడ్డున 1917 వ సంవత్సరం మహాత్మా గాంధీ ఈ ఆశ్రమాన్ని నిర్మించారు. అప్పటినుంచి 1930 సంవత్సరం వరకు గాంధీజీ ఇదే ఆశ్రమంలో నివసించారు. భారత స్వాతంత్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన దండయాత్ర ను 1930 మార్చ్ 12 వ తేదీ ఇక్కడి నుంచే గాంధీజీ ప్రారంభించారు. సోమవారం ఆశ్రమాన్ని సందర్శించిన యార్లగడ్డ ఆశ్రమం మొత్తం కలియ తిరిగి ఆశ్రమ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలోని నేలకు నమస్కరించి గాంధీజీ వినియోగించిన వస్తువులను చూస్తూ ఆయన స్మృతులను గుర్తుచేసుకున్నారు. ప్రపంచంలోనే ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రాత్మక పవిత్ర స్థలాన్ని సందర్శించడం గొప్ప అనుభూతినిచ్చిందని ఈ సందర్భంగా యార్లగడ్డ పేర్కొన్నారు. ఆ మహనీయుడు నడయాడిన పవిత్ర భూమిలో కొద్ది సమయం గడపటం ఉత్సాహా న్నిచ్చింద న్నారు. జాతిపిత గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత అంకితభావంతో పని చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన టి20 ప్రపంచ కప్ ఫైనల్ పోటీని స్టేడియంలో ఉండి ప్రత్యక్షంగా తిలకించిన ఆయన భారత జట్టు తిరుగులేని ఆదిపత్యా న్ని ప్రదర్శించి ఘన విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్టేడియ ంలోని దాదాపు 1.32 లక్షల మంది క్రికెట్ అభిమానుల కేరింతల మధ్య ఉండి మ్యాచ్ తిలకించడం తన జీవితంలో మర్చిపోలేని సంఘటనగా పేర్కొన్నారు. ఇంతటి భారీ జనసమూహం మధ్య తాను ఎప్పుడు క్రికెట్ మ్యాచ్ చూడలేదని, ఇంత జన సమూహం ఉన్న బహిరంగ సభలలోనూ తాను ఇప్పటి వరకు పాల్గొన లేదని తెలిపారు. భారత జట్టు విజయాన్ని దగ్గరుండి చూడటం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింద న్నారు. స్టేడియంలో ఉన్న జన సమూహం కన్నా ఎక్కువమంది (1.35లక్షలు ) గన్నవరం నియోజ కవర్గం లో తనకు ఓట్లు వేసి శాసనసభకు పంపిం చారని వారందరి సమస్యలు తీర్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ముందంజలో నిలపాలన్న ఆకాంక్ష కలిగిందన్నారు.



# ఆగిరిపల్లి రిజర్వాయర్ శుభ్రపరచాలి

● సబ్ కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి

**ఆగిరిపల్లి, మార్చి 10**

ఆగిరిపల్లి మండలంలోని గ్రామాలకు సురక్షితమైన మంచినీరు అందించే ఆగిరిపల్లి రిజర్వాయర్‌ను వెంటనే శుభ్రపరచాలని గ్రామస్తులు నూజివీడు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామస్తుల వివరాల ప్రకారం, ఆగిరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దేవుని చెరువు వద్ద సుమారు 30 సంవత్సరాల క్రితం 27 ఎకరాల విస్తీర్ణంలో రిజర్వాయర్ నిర్మించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు జలాలను నిల్వ చేసి శుద్ధి చేసి ఆగిరిపల్లి మండలంలోని 14 అవాస ప్రాంతాలకు, అలాగే నూజివీడు మండలం రావిచెర్ల గ్రామానికి సురక్షితమైన తాగునీటిని ఈ రిజర్వాయర్ ద్వారా సరఫరా చేస్తున్నారు. అయితే ప్రస్తుతం రిజర్వాయర్ పరిధిలో తుమ్మ చెట్లు విపరీతంగా పెరగడంతో నీరు కలుషితమవుతున్న పరిస్థితి నెలకొన్నదని గ్రామస్తులు తెలిపారు. ఈ నీటినే గ్రామ ప్రజలు వినియోగిస్తున్నందున వెంటనే రిజర్వాయర్‌ను శుభ్రపరచి ప్రజల కు పరిశుభ్రమైన మంచి నీరు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో గ్రామస్థుడు గంప వెంకటేశ్వ రరావు నూజివీడు ఉప కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రిజర్వాయర్‌లో పెరిగిన తుమ్మ చెట్లను తొలగించి నీటిని శుద్ధి చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా రిజర్వాయర్ చుట్టూ ఉన్న కరకట్టను శుభ్రపరిచి అభివృద్ధి చేసి ఉద్యానవనంగా మార్చాలని గ్రామస్తులు సూచించారు. అలా చేస్తే గ్రామ ప్రజలకు విశ్రాంతి స్థలంగా మారడంతో పాటు పర్యాటక ప్రదేశంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంపై యుద్ధ ప్రభావం తగ్గించేలా చర్యలు



**అమరావతి, మార్చి 10 (**

ఎల్పీజీ, గుడ్లు, అరటి వంటి వాటి ఎలాంటి ప్రభావం ఉందోననే అంశంపై నిరంతరం పరిశీలించాలని సీఎం సూచించారు. యుద్ధ ప్రభావిత దేశాలతో పాటు ఇతర ప్రాంతాల్లో తెలుగు వారు ఉన్న చోట పరిస్థితిని ఎప్పటికప్పుడు గుర్తించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. విదేశాంగ వ్యవహారాల శాఖతో సంప్రదించి ప్రవాసాంధ్రుల క్షేమంగా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి రియల్ టైమ్ గవర్నెన్సు కేంద్రంతో పాటు ఉన్నతాధికారులు ఓ బృందంగా ఏర్పడి ఎప్పటికప్పుడు పరిస్థితిని అంచనా వేయాలని సూచించారు. అంతకుముందు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థలు అందిస్తున్న పౌర సేవలు, విద్యుత్ సరఫరా, పాఠశాల, ఉన్నత విద్య, ఇసుక సరఫరా లాంటి అంశాలపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుత ఏడాదిలో విద్యుత్ వినియోగం గరిష్టంగా 14,013 మెగావాట్లకు చేరుకుందని అధికారులు వివరించారు. విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఎనర్జీ ఆడిట్ నిర్వహించి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి డిస్కంలను ఆదేశించారు. ఈ విషయంలో వినియోగదారులకు పూర్తి సమాచారం ఇచ్చేలా చర్యలు చేపట్టాలని డిస్కంలకు సూచించారు. అటు పాఠశాల, కళాశాల విద్యకు సంబంధించిన అంశాల్లో సిలబస్, మధ్యాహ్న భోజనం, పరిశుభ్రమైన తరగతి గదులు వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తృణ ధాన్యాలతో చిక్కీ లాంటి పౌష్టికాహారం అందించే అంశాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.

ఉగాది రోజున 2.50 లక్షల మంది లబ్దిదారుల సామూహిక నూతన గృహ ప్రవేశ కార్యక్రమం చేపడుతున్నామని, వారికి ప్రభుత్వం తరపు నుంచి స్థానిక ప్రజాప్రతినిధులు అందించేలా అధికారిక లేఖ వెళ్లేలా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ఇసుక సరఫరా జరగాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని సీఎం సూచించారు. ఇటీవల ఢిల్లీలోని ఏఐ ఇంపాక్ట్ ఇండియా సమ్మిట్లో కుదుర్చుకున్న ఒప్పందాలు సాకారం అయ్యేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుకు భారత్ జెన్, నెక్స్ జెన్, ఐబీఎం లాంటి సంస్థలు ముందుకు వచ్చాయని వచ్చే విద్యా సంవత్సరం నుంచే కోర్సులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని సీఎం అన్నారు. అటు కాలిబో సంస్థ ఏర్పాటు చేయదలచిన ఏఐ శాండ్ బాక్స్ వచ్చే నాలుగు నెలల్లో స్టార్టప్ ల కోసం అందుబాటులోకి వచ్చేలా చూడాలన్నారు. ఎన్విడియా సంస్థ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో భాగసామ్యం వహించేలా చూడాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ రైతుకూ సహకారం అందించేలా ఏఐ ఆగ్రానమిస్ట్, విద్యా బోధనకు సహకారం అందించేలా ఏఐ ట్యూటర్, ప్రాథమికంగా వైద్య సలహాలు అందించేలా ఏఐ డాక్టర్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పేషెంట్ ప్రిస్క్రిప్షన్ కూడా యాప్ ద్వారా వచ్చేలా చూడాలన్నారు. సీసీ టీవీ యాప్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 14 వేల సీసీ కెమెరాలను అనుసంధానించి నేర నియంత్రణ చేపట్టేలా చూడాలన్నారు. నేరస్థులను గుర్తించి నేరాలకు అడ్డుకట్టే వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీని త్వరితగతిన అందుబాటులోకి తేవటంతో పాటు డ్రోన్ ఫ్లైయింగ్ ట్రాక్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రిమోట్ పైలట్ ట్రైనింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలన్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ సహకారంతో అత్యుత్తమ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఏటీసీ తరహాలోనే డ్రోన్ ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థను కూడా రూపొందించాలన్నారు. వాట్సప్ గవర్నెన్సు వినియోగం మరింత పెంచేలా పౌరులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, ఐటీ, ఆర్టీజీఎస్, గనులు, విద్య, ఆర్థిక, ప్రణాళిక శాఖల అధికారులు హాజరయ్యారు.

# ప్రతిపక్ష నేతకు అవకాశమివ్వలేదు

**న్యూఢిల్లీ, మార్చి 10**

ఓం బిర్లా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, కొందరు మహిళా ఎంపీలపైఆయన నిరాధార ఆరోపణలు చేశారని, కొన్ని అంశాలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రభుత్వం ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పాక్షికంగా వ్యవహరించాలని కోరారు. స్పందించిన అధికార పక్షం, ఓం బిర్లాను తొలగించేందుకు తీసుకువచ్చిన తీర్మానం వార్తల్లో నిలిచేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నంగా అభివర్ణించింది. ఓం బిర్లా నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నారంటూ మద్దతు తెలిపింది. స్పీకర్ స్థానంలో ఉన్న వారు తమను తాము సమర్థించుకునేందుకు సభలో జరిగే ఓటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉన్నప్పటికీ ఓటింగ్‌కు దూరంగా ఉండాలని బిర్లా నిర్ణయించుకున్నారు. హోం మంత్రి అమిత్ షా ప్రసంగంతో బుధవారం ఈ తీర్మానంపై చర్చ ముగియనుంది. తటస్థంగా ఉంటారని ఆశించాం. కానీ, కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తీర్మానంపై చర్చను ప్రారంభించారు. సభా మర్యాదను కాపా డేందుకు, రాజ్యాంగాన్ని రక్షించేందుకే స్పీకర్‌ను తొలగించేందుకు ప్రతిపక్షం తీర్మానం తీసుకు రావాల్సి వచ్చిందన్నారు. 'స్పీకర్ తటస్థంగా వ్యవహరిస్తారని అందరూ ఆశిస్తారు. కానీ ఓం బిర్లా పక్షపాతంతో వ్యవహరించారు. ప్రతిపక్ష నేత ప్రసంగాన్ని ఆయన ఎన్నోసార్లు అడ్డుకున్నారు. ప్రతిపక్ష నేత మాట్లాడుతుండగానే మరో సభ్యుడికి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు'అని గొగోయ్ ఆరోపించారు. సభలో వాక్ స్వాతంత్ర్యం లేనేలే దన్నారు. సభ్యులందరికీ వ్యక్తిగతంగా స్పీకర్‌తో సత్సంబంధాలే ఉన్నప్పటికీ, ఈ తీర్మా నం తేవాల్సి రావడం విచారకరమని గొగోయ్ పేర్కొన్నారు.

ఈ చర్చ సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు జోక్యం చేసుకుంటూ.. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి ఓం బిర్లా సభ్యుల పట్ల ఎటువంటి పక్షపాతం లేకుండా వ్యవహరించారన్నారు. అధికార పక్షం కంటే ప్రతిపక్ష సభ్యులకే తమ అభిప్రాయాలు వెల్లడించేందుకు ఎక్కువ అవకాశాలిచ్చారని తెలిపారు. అధికారం కోల్పోయిన 2014 నుంచి కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ వ్యవస్థలపై దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈసారి స్పీకర్ పదవినే లక్ష్యంగా చేసుకుందని, ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి అని ఆయన అభివర్ణించారు. డీఎంకే నేత టీఆర్ బాలు, టీడీపీకి చెందిన శ్రీకృష్ణ దేవరాయలు, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, శివసేన(యూబీటీ) సభ్యుడు అర్వింద్ సావంత్, టీఎంసీకి చెందిన మహువా మొయిత్రా, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే చర్చలో పాల్గొన్నారు.

# రాష్ట్రమంతటా జనసేన ఆవిర్భావ వేడుకలు

**అమరావతి, మార్చి 10**

'పార్టీ పతాకాన్ని జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, సభ్యత్వం పొందిన వారి సమక్షంలో ఎగురవేయాలి. సైద్ధాంతిక బలంతో, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా జనసేన ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు నాయకులు వివరించాలి. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలను చేపట్టాలి' అని పవన్‌కల్యాణ్ ఆదేశించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ దఫా రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే నివేదికలను పరిగణనలోకి తీసుకుని అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చినట్లు జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్ర స్థాయి కార్యక్రమం కాకుండా రాష్ట్రమంతటా నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మార్చి 17 వరకు పొడిగించాలని ఆ పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఫిబ్రవరి 26న ప్రారంభమైన ఈ కార్యక్రమం మార్చి 10 వరకు నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. సభ్యత్వ నమోదు గడువు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, పార్టీ ఎమ్మెల్యేలు కోరిన మీదట మార్చి 17 వరకు పొడిగించినట్లు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వెల్లడించింది.

# మరో రెండు నెలలు మహాత్మా ఉపాధే

**అమరావతి, మార్చి 10**


కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నరేగాకు రూ.30 వేల కోట్లు కేటాయించింది. ఇప్పటికే కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు రెండు నెలలపాటు లేబర్ బడ్జెట్‌ను కేంద్రం ప్రకటించింది. మన రాష్ట్రానికి చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఈ నెల 17న సమావేశం కానుంది. ఈ సమావేశంలో మన రాష్ట్రానికి సంబంధించి లేబర్ బడ్జెట్‌ను ప్రకటిస్తారని భావిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు మరో 2 నెలలపాటు వెసులుబాటు కలిగిందంటున్నారు.



# వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం

## మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు, మార్చి 10**



రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యంగా మారిందని విమర్శించారు. నూజివీడులో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. మా కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు విశ్వాసంతో 164 స్థానాలు ఇచ్చారని ఆయన తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సుమారు రూ.9,74,000 కోట్ల అప్పుల భారం రాష్ట్రంపై మోపారని ఆరోపించారు. ఆర్థిక లెక్కలపై వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఆర్థిక లెక్కల ప్రకారం 2024--25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.81,071 కోట్లు అప్పు చేసిందని, అందులో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులు కూడా ఉన్నాయని తెలిపారు. మూడు నెలల్లో వైసీపీ ప్రభుత్వం రూ.27,205 కోట్లు అప్పు చేసిందని, కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల్లో రూ.53,866 కోట్లు మాత్రమే అప్పు చేసిందని వివరించారు. ఇందులో రూ.16,141 కోట్లను మూలధన వ్యయాలపై ఖర్చు చేసి రాష్ట్రానికి ఆదాయ వనరులు సృష్టిస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్ల రాష్ట్రంపై బ్యాంకులు, పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లు నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోల్పోయిన విశ్వసనీయతను పునరుద్ధరించేందుకు కాంట్రాక్టర్లు, ఉద్యోగులకు రూ.20 వేల కోట్ల బకాయిలను చెల్లించామని తెలిపారు. సంక్షేమ పథకాల విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం చెప్పుకున్నంతగా చేయలేదని మంత్రి విమర్శించారు. తల్లి కి వందనం పథకం ద్వారా ఇప్పటికే రూ.10,090 కోట్లు ఖర్చు చేశామని, వచ్చే మూడు సంవత్సరాల్లో మరో రూ.30 వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నామని చెప్పారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 20 నెలల్లోనే రూ.58,654 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తోందని, పోలవరం ప్రాజెక్టు మరియు అమరావతి రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు రూ.8.50 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చామని, వాటి ద్వారా యువతకు భారీగా ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. వైసీపీ పాలనలో గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లలా భావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.



# గన్నవరం ఎన్టీఆర్ సర్కిల్‌లో ముమ్మరంగా వాహన తనిఖీలు

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**గన్నవరం, మార్చి 10**

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గన్నవరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వాహన తనిఖీలను ముమ్మరం చేసినట్లు గన్నవరం ఎస్ఐ ఎం. నాగరాజు తెలిపారు. మంగళవారం తన సిబ్బందితో కలిసి ఆయన స్వయంగా వాహనాల తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తగా ఈ తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రధానంగా ఈ క్రింది అంశాలపై దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం, అతి వేగం, ట్రిపుల్ రైడింగ్‌పై కఠిన చర్యలు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ , ఇన్సూరెన్స్ వంటి కీలక పత్రాలను తనిఖీ చేయడం. వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్నదే పోలీసు శాఖ ఉద్దేశ్యం. వాహనదారులు పోలీసులకు సహకరించి, నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల రహిత గన్నవరంగా తీర్చిదిద్దాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పోలీసులకు చిక్కిన హుండీల దొంగలు

**గోకవరం, మార్చి10**

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో గత కొన్ని రోజులుగా పలు ఆలయాల్లో హుండీలను ఎత్తుకుపోతున్న దొంగలు ఎట్టకేలకు స్థానిక పోలీసులకు చిక్కారు.వివరాలను ఎస్సై వీఎన్వీ పవన్ కుమార్ మీడియాకు తెలిపారు.మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కమెడి హేమంత్ దుర్గాప్రసాద్ కు చిన్ననాటి నుంచే దేవాలయాల్లో డబ్బులు దొంగిలించే అలవాటు ఉంది.క్రమేపీ చెడు వ్యసనాలకు బానిసై నేరస్థునిగా మారాడు.రాజానగరం, గండేపల్లి, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్లలో దేవాలయాల్లో దొంగతనాల కేసుల్లో ముద్దాయిగా ఉన్న దుర్గాప్రసాద్ రాజానగరం కేసులో జైలు శిక్ష అనుభవించి గత సంవత్సరం నవంబరులో జైలునుంచి బయటకు వచ్చాడు.దుర్గాప్రసాద్ కు గతంలో పరిచయమున్న మండలంలోని కృష్ణునిపాలెం కుంచె దుర్గయ్య అలియాస్ కిషోర్ తో కలిసి ఈమధ్య కాలంలో కొత్తపల్లి,కామరాజుపేట,తంటికొండ గ్రామాల్లోని దేవాలయాల్లో హుండీలను ఎత్తుకెళ్లారు.ఈ నేరాలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా వచ్చిన సమాచారం మేరకు దుర్గాప్రసాద్,దుర్గయ్యలను అరెస్టు చేసి వారి వద్ద నుండి కొంత నగదు, నేరాలకు ఉపయోగించిన మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు.విచారణ అనంతరం ముద్దాయిలను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.



# 'కూటమి నేతల తీరు ఆకతాయితనంగా ఉంది'

**రాజమహేంద్రవరం, మార్చి10**

కల్తీ పాల ఘటన బాధితుల గురించి కూటమి నేతలు పట్టించుకునే స్థితిలో లేరని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. కూటమి నేతలకు నాటకాలు వేయడానికి టైం ఉంది.. కానీ కల్తీ పాల బాధితుల గురించి పట్టించుకునే టైం లేదా అని ప్రశ్నించారు. ఈరోజు(మంగళవాం, మార్చి 10వ తేదీ) రాజమహేంద్రవరం ఆసుపత్రిలో కల్తీ పాల బాధితులను పరామర్శించారు మాజీ ఎంపీ మార్గాని భరత్.రాజమండ్రిలో కూటమి నేతల తీరు ఆకతాయితనంగా ఉంది. నాటకాలు వేయడానికి టైం ఉంది కానీ... చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మంత్రి సత్య కుమార్‌లకు కల్తీ పాల బాధితుల గురించి పట్టిం చుకునే పరిస్థితి లేదా?, దీన్నో యాక్సిడెంట్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. బాధితుల శాంపిళ్ళు నేషనల్ ఫోరెన్సిక్ లేబరేటరీకి ఎందుకు పంపలేదు. ఈ వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించాలి. అప్పుడే నిజానిజాలు వెల్లడవుతాయి. పోలీసులు అన్ని రకాలుగా దర్యాప్తు జరపాలి. 160 లీటర్ల పాలు తీసుకొస్తే 20 కుటుంబాలు మాత్రమే ఎందుకు ఎఫెక్ట్ అయ్యాయి. పాలలో యూరియా కలి సిందా... ఫార్మాలిన్ కలిసిందా... గిట్టని వాళ్లు ఏమైనా పురుగుల మందు కలిపా రా... అన్న విషయాలు ఇప్పటివరకు స్పష్టం కాలేదు. బాధితు కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ మిల్క్ ప్రొక్యూర్ మెంట్ యాక్ట్ తీసుకొచ్చారు. ఆ చట్టాన్ని ఎందుకు ఇంప్లిమెంట్ చేయడం లేదు. చిన్నారులు సైతం మృతువుతో పోరాడుతున్నారు. మీ కుటుంబంలోనే ఇటువంటి ఘటనలు జరిగితే ఇలాగే ప్రవర్తిస్తారా?, పురుగుల మందు తీసుకుని ఎలా తీవ్ర అనారోగ్యం ఎదుర్కొంటారో అటువంటి పరిస్థితులు ఇక్కడ కనిపిస్తున్నాయి. ల్యాబ్ నుంచి రిపోర్టు రావడానికి వారాలు ఎందుకు పడుతుంది.ప్రభుత్వం హైడ్రామా ఆడుతోంది.

### కల్తీ పల కేసు CBIకి అప్పగించాలి

ఈ ఘటన జరిగిన తర్వాత హెరిటేజ్ అడ్వర్టైజ్మెంట్లు విపరీతంగా పెంచింది. ఈ ఘటనను కూడా వ్యాపారం కోసం వాడుకుంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ కల్తీయే. బాధిత కుటుంబాలకు 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలి' అని డిమాండ్ చేశారు.

# ముగిసిన నష్టాల పరంపర

## 639 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్.. 80 స్థాయికి పడిపోయిన క్రూడ్ ఆయిల్!

**భారీ వరుస నష్టాల తర్వాత కాస్త ఉపశమనం. వారం రోజుల తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయి. మంగళవారం భారీగా లాభపడ్డాయి. బెంచ్‌మార్క్, సెక్టోరల్ సూచీలు రాణించాయి. నిన్న 116 డాలర్లకు చేరిన క్రూడాయిల్ బ్యారెల్ ధర నేడు ఒక్కసారిగా క్రాష్ అవ్వడం, మళ్లీ 80 డాలర్ల స్థాయికి రావడం పాజిటివ్ సెంటిమెంటును నింపింది. అలాగే సీజ్‌ఫైర్‌కు సంబంధించిన వార్తలు వస్తుండటం, ఇతర పరిణామాలు, రూపాయి విలువ పెరుగుదల, ఇన్వెస్టర్లు వాల్యూ బయింగ్‌కు దిగడం వంటివి ఇందుకు దోహదం చేశాయి. మొత్తంగా నిఫ్టీ 233, సెన్సెక్స్ 639 పాయింట్ల మేర రాణించాయి.**



క్రితం సెషన్లో 77,566 వద్ద ముగిసిన బీఎస్ఈ సెన్సెక్స్ మంగళవారం 78,375 వద్ద మొదలైంది. 77,745 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. 78,526 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని అందుకుంది. చివరికి 639 పాయింట్ల లాభంతో 78,205 వద్ద ముగిసింది. 24,280 వద్ద ఓపెనైన ఎన్ఎస్ఈ నిఫ్టీ 24,079 వద్ద కనిష్ఠ, 24,303 వద్ద గరిష్ఠ స్థాయుల్ని అందుకుంది. మొత్తంగా 233 పాయింట్లు ఎగిసి 24,261 వద్ద క్లోజైంది. నిఫ్టీ బ్యాంకు 931 పాయింట్లు పెరిగి 56,950 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈలో నేడు మార్కెట్ బ్రెడ్త్ బయ్యర్లకు అనుకూలంగా మారింది. మొత్తం 3305 స్టాక్స్ ట్రేడ్ అవ్వగా 2544 లాభపడ్డాయి. 673 నష్టపోయాయి. 52వారాల గరిష్ఠాన్ని 29 షేర్లు, 52వారాల కనిష్ఠాన్ని 161 తాకాయి. అప్పర్ సర్క్యూటును 105 లోయర్ సర్క్యూటును 63 చేరాయి. నిఫ్టీ50లో 41 కంపెనీలు లాభపడగా 9 నష్టపోయాయి. శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్ ప్యాసింజర్, ఐచర్ మోటార్స్, ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఇన్ఫీ, ఎటర్నల్, రిలయన్స్, భారతీ ఎయిర్టెల్, ఓఎన్జీసీ షేర్లు నష్టపోయాయి. నేడు చమురు, ఐటీ మినహా అన్ని రంగాల సూచీ రాణించాయి. ఆటో, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, పీఎస్‌యూ బ్యాంకు, ఫైనాన్స్, రియాల్టి, మెటల్, కన్జంప్షన్, ఫార్మా, ఎనర్జీ, హెల్తుకేర్ సూచీలు ఎగిశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి 53 పైసలు బలపడి 91.80 వద్ద స్థిరపడింది. 2024 ఆర్థిక సంవత్సరం, అంతకంటే ముందు కాలానికి సంబంధించి అదనంగా వసూలు చేసిన సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్‌ను వెల్లడించి, తిరిగి చెల్లించాలని ఎన్ఎస్ఈ బ్రోకర్లను కోరింది. స్టాక్ మార్కెట్లో ఇండియా వోలటాలిటీ ఇండెక్స్ 20 శాతం మేర పడిపోయింది. సెబీ అధ్యయనం ప్రకారం ప్రతి డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ పై సుమారు 100 వ్యాఖ్యలు వస్తున్నాయని, అందులో సగం రిస్క్ ఫ్యాక్టర్లపైనే ఉంటున్నాయని తెలిసింది. ఫిబ్రవరి నెలలో సిప్ ఇన్ ఫ్లోలు 29,845 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి, అయితే ఇదే సమయంలో 28 నెలల తర్వాత మొదటిసారిగా సిల్వర్ ఈటీఎఫ్ ల నుండి నిధుల ఉపసంహరణ జరిగింది. ఆయిల్ ధరల పెరుగుదల వల్ల భారత్ గ్యాస్ పరంగా ఎదుర్కొనే ఇబ్బందులపై కోటక్ మహీంద్రాకు చెందిన ప్రతీక్ గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. జెఫరీస్ సంస్థ దివిస్ ల్యాబ్స్‌కు 8,200 రూపాయల టార్గెట్ ధరతో, అంబర్ ఎంటర్‌ప్రైజెస్‌కు 9,120 రూపాయల టార్గెట్ ధరతో బై రేటింగ్‌ను కొనసాగించింది. ఇన్‌క్రెడ్ సంస్థ జుబిలెంట్ ఇంగ్రేవియా రేటింగ్‌ను యాడ్ కు అప్‌గ్రేడ్ చేస్తూ 780 రూపాయల టార్గెట్ నిర్ణయించింది. మీషో షేరుపై హెచ్ఎస్బిసి హోల్డ్ రేటింగ్‌ను ప్రారంభించి 160 రూపాయల టార్గెట్ ధరను ఇచ్చింది. హ్యాపీయెస్ట్ మైండ్స్ సంస్థ తన వృద్ధి అంచనాలను సవరించడంతో ఆ షేరు 19 శాతం వరకు పెరిగింది. అలాగే కేఈఐ ఇండస్ట్రీస్ షేరు ధర గత 11 నెలల్లో లేనంతగా భారీగా పెరిగింది. టోరెంట్ పవర్ 2,000 కోట్ల రూపాయల విలువైన ఎన్సీడీలను కేటాయించింది. ఐపీఓల విషయానికి వస్తే, మొదటి రోజు ఇన్నోవిజన్ ఐపీఓ 0.02 రెట్లు, రెండో రోజు రాజపుతానా స్టెయిన్‌లెస్ ఐపీఓ 0.36 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి.

### 1. టాటా పవర్

టాటా పవర్ స్టాక్ ప్రస్తుతం రూ.370 సపోర్ట్ జోన్ వద్ద బలమైన పుంజుకొనే సంకేతాలను చూపు తోం ది. గత కొంతకాలం కన్సాలిడే షన్‌లో ఉన్న ఈ స్టాక్, ఇప్పుడు బుల్లిష్ ట్రెండ్‌లోకి మారుతోంది. కంపెనీ తన పునరుత్పాదక ఇంధన (Renewable Energy) సామర్థ్యాన్ని పెంచుకోవడం మరియు ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించడం దీనికి ప్రధాన బలాలు. టెక్నికల్‌గా చూస్తే, రూ.370 వద్ద కొనుగోలు చేయడం (Buy on Dips) మంచి వ్యూహం. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఈ స్టాక్ మంచి లాభాలను ఇచ్చే అవకాశం ఉంది. రాబోయే కాలంలో ఇది తన పాత గరిష్టాలను అధిగమించి కొత్త శిఖరాలను చేరుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

### 2. గ్లెన్‌మార్క్ ఫార్మా.

గ్లెన్‌మార్క్ స్టాక్ రూ.2200 స్థాయి వద్ద స్పష్టమైన బుల్లిష్ బ్రేక్-అవుట్‌ను ప్రదర్శిస్తోంది. కంపెనీ తన అప్పులను తగ్గించుకోవడం మరియు అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త మందుల ఆవిష్కరణల వల్ల పెట్టుబడిదారులలో నమ్మకం పెరిగింది. చార్ట్స్‌లో ఇది 'హైయర్ హై' (Higher High) ప్యాట ర్న్‌ను ఫాలో అవుతోంది, ఇది ట్రెండ్ పటిష్టంగా ఉందని సూచిస్తుంది. ఏదైనా చిన్న పతనం వస్తే దానిని కొనుగోలుకు అవకాశంగా మలుచుకోవచ్చు. దీర్ఘకాలిక దృక్పథంతో ఈ స్టాక్‌ను హోల్డ్ చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చు. రూ.2400-రూ.2500 లక్ష్యాలతో ఈ స్టాక్‌ను మీ పోర్ట్‌ఫోలియోలో ఉంచుకోవడం ప్రయోజనకరం.

### 3. టోరెంట్ ఫార్మా

టోరెంట్ ఫార్మా స్టాక్ చాలా కాలం పాటు కన్సాలిడేషన్ దశలో ఉన్న తర్వాత, ఇప్పుడు రూ.4400 స్థాయిని దాటి బుల్లిష్‌గా మారింది. ఇది స్వల్పకాలిక ట్రేడర్లకు మంచి అవకాశాలను కల్పిస్తోంది. కంపెనీకి ఉన్న బలమైన దేశీయ మార్కెట్ వాటా మరియు మెరుగైన లాభాల మార్జిన్లు ఈ వృద్ధికి తోడ్పడుతున్నాయి. టెక్నికల్ పరంగా రూ.4350 స్థాయి ఇప్పుడు బలమైన సపోర్ట్‌గా పనిచేస్తుంది. స్వల్పకాలికంగా ఈ స్టాక్ రూ.4700 మరియు ఆపై స్థాయిలకు చేరుకునే అవకాశం ఉంది. బ్రేక్-అవుట్ తర్వాత వాల్యూమ్స్ కూడా పెరుగుతుండటం వల్ల, వేగంగా లక్ష్యాలను చేరుకోవడానికి అవకాశం ఉంది.

### 4. డాక్టర్ రెడ్డీస్

డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ స్టాక్ రూ.1300 కీలక స్థాయిని అధిగమించి తన బుల్లిష్ ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. మల్టీ-ఇండికేటర్ విశ్లేషణ ప్రకారం, ఈ స్టాక్ తన అన్ని ప్రధాన మూవింగ్ యావరేజెస్ (వీశీజఱఅస్త్ర ాూజవతీుస్త్రవం) పైన ట్రేడవుతోంది. ఏదైనా చిన్నపాటి మార్కెట్ ఒడిదుడుకుల వల్ల ధర తగ్గితే, దానిని సేకరించడం (ూూఎఎఎబఎబశ్రీఫ్వ) సరైన పద్ధతి. గ్లోబల్ జెనరిక్ మార్కెట్లలో కంపెనీకి ఉన్న పట్టు వల్ల ఆదాయం స్థిరంగా పెరుగుతోంది. దీర్ఘకాలికంగా ఈ స్టాక్ నాణ్యమైన గ్రోత్ స్టాక్‌గా నిలుస్తుంది. భవిష్యత్తులో రూ.1450-రూ.1500 లక్ష్యాలను ఆశించవచ్చు.

### 5. అరబిందో ఫార్మా .

భారీ పతనం తర్వాత, అరబిందో ఫార్మా రూ.1275 వద్ద తన ట్రెండ్‌ను సానుకూలంగా మార్చుకుంది. ఇది 'రికవరీ ఫేజ్' నుండి 'బుల్లిష్ ఫేజ్'లోకి ప్రవేశిస్తున్నట్లు టెక్నికల్ చార్ట్స్ చెబుతున్నాయి. కంపెనీ ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్స్ సానుకూలంగా రావడం మరియు కొత్త యుఎస్ ప్రాజెక్ట్‌లు దీనికి ఊతాన్నిస్తున్నాయి. ప్రతి పతనం వద్ద (ూఅం ఱఅజూ) ఈ స్టాక్‌ను యాడ్ చేసుకోవడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరం. ప్రస్తుతం ఏర్పడిన బుల్లిష్ మొమెంటం ఈ స్టాక్‌ను రూ.1350 స్థాయి వరకు తీసుకెళ్లవచ్చు. ఫార్మా రంగంలో వాల్యూ ఇన్వెస్ట్‌మెంట్ చేయాలనుకునే వారికి ఇది ఒక గొప్ప ఎంపిక.



**మూర్తినాయుడు పాదం**
నిఫ్టీ మాస్టర్, స్టాక్ మార్కెట్ అనలిస్ట్
988 555 9709

# టీమిండియా ఆటగాళ్లపై కనకవర్షం

## రూ.131కోట్ల నజరానా ప్రకటించిన బిసిసిఐ



ముంబయి: టి20 ప్రపంచ కప్‌ను వరుసగా రెండోసారి కైవసం చేసుకున్న టీమిండియా ఆటగాళ్లపై కనకవర్షం కురిసింది. జట్టు ఆటగాళ్లతో పాటు సహాయ సిబ్బందికి కలిపి భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) 131కోట్ల రూపాయలను వారికి అందజేయనున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ విషయాన్ని బిసిసిఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపారు. ఐసిసి టి20 ప్రపంచ కప్‌ను మూడుసార్లు కైవసం చేసుకున్న ఏకైక జట్టు టీమిండియానే. ఈ ఫార్మాట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్లలోనూ ఒకటిగా టీమిండియా కొనసాగుతోంది. ఈ క్రమంలో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నట్లు సైకియా ఆ ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తాన్ని 15 మంది ఆటగాళ్లతోపాటు కోచింగ్ స్టాఫ్, ఇతర సపోర్టింగ్ స్టాఫ్‌కు కూడా అందుకోనున్నారు. అత్యధిక నగదు మాత్రం ఆటగాళ్లకు సమంగా అందుతుంది. ఆ తర్వాత కోచింగ్ స్టాఫ్‌కు దక్కుతుంది. చివరగా సపోర్టింగ్ స్టాఫ్‌కు అందజేస్తారు. ఇక కెప్టెన్ సూర్య కుమార్‌కు అందరికంటే ఎక్కువగా భారీగా ప్రోత్సాహం అందుతుంది. 2024లోనూ భారీ నజరానా ప్రకటించింది. అప్పుడు రూ.125కోట్లు అందజేసింది. ఇక టోర్నీలో విజేతగా నిలిచిన జట్టుకు అందించే ప్రైజ్‌మనీగా ఇండియాకు ఐసిసి నుంచి రూ.27.48 కోట్లు దక్కిన సంగతి తెలిసిందే. రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ జట్టుకు రూ.14.65 కోట్లు అందాయి.

### ప్రపంచకప్ జట్టులో నలుగురికి చోటు

టి20 ప్రపంచకప్ 'టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్' ను ఐసిసి మంగళవారం ప్రకటించింది. ఇందులో నలుగురు భారత క్రికెటర్లకు చోటు దక్కగా.. కెప్టెన్‌గా దక్షిణాఫ్రికాకు చెందిన ఐడెన్ మార్‌క్రమ్ ఎంపికయ్యాడు. 321 పరుగు లతో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గా నిలిచిన సంజూ శాంసన్ తో పాటు ఇషాన్ కిషన్ (317పరుగులు), హార్ధిక్, స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (14 వికెట్లు)లకు చోటు దక్కింది. జట్టు: మార్‌క్రమ్, ఎన్గిడి(దక్షిణాఫ్రికా), సాహిబ్‌జాదా ఫర్హాన్ (పాకిస్థాన్), శాంసన్, ఇషాన్, హార్ధిక్, బుమ్రా(భారత్), విల్ జాక్స్ (ఇంగ్లండ్), హోల్డర్ (వెస్టిండీస్), రషీద్ (ఇంగ్లండ్), ముజార్బనీ (జింబాబ్వే) షాడ్లే(అమెరికా; 12వ ఆటగాడు).



# ఫుట్‌బాల్‌లో భారత్‌కు నిరాశ

## చైనీస్ తైపీ చేతిలో 3-1తో ఓటమి

### ఎఎఫ్‌సి మహిళల ఆసియాకప్

సిడ్నీ: ఎఎఫ్‌సి మహిళల ఆసియాకప్ ఫుట్‌బాల్ టోర్నీలో భారతజట్టు నిర్ణయాత్మక మ్యాచ్‌లో ఓటమిపాలైంది. మంగళవారం జరిగిన గ్రూప్-సి లీగ్ మ్యాచ్‌లో భారత మహిళలజట్టు 1-3తో పరాజయాన్ని చవిచూసింది. సిడ్నీ స్టేడియంలో ఈ మ్యాచ్‌లో 12వ ని.లో యు-యుషన్ 12వ ని.లో ఒక గోల్ కొట్టి చైనీస్ తైపీని 1-0 ఆధిక్యతలో నిలిపింది. ఆ తర్వాత భారత్ తరఫున కళ్యాణ్ 39వ ని.లో ఒక గోల్ చేయడంలో స్కోర్ 1-1తో సమమైంది. తొలి అర్ధభాగం అదనపు సమయంలో చైనీస్ తైపీ తరఫున హి-హుయాన్ ఒక గోల్ చేయడంలో తైపీ జట్టు 2-1 ఆధిక్యతలో నిలిచింది. దీంతో తొలి అర్ధభాగం ముగిసేసరికి చైనీస్ తైపీ జట్టు 2-1 ఆధిక్యతలో నిలువగా.. 77వ ని.లో యు-టింగ్ మరో గోల్ చేయడంలో తైపీ జట్టు 3-1 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత భారతజట్టులో రెండు మార్పులు చేసినా ప్రయోజనం లేదు.



# ఇక వన్డేలపై బుమ్రా గురి!

## ఎక్కువ మ్యాచ్‌లు ఆడాలని నిర్ణయం

న్యూఢిల్లీ: భారత స్టార్ పేస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా వరుసగా రెండోసారి జట్టు టి20 ప్రపంచ కప్‌ను గెలుచుకోవడంలో కీలకపాత్ర పోషించాడు. 2024లో 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా నిలిచిన అతను... ఈసారి 'ప్లేయర్ ఆఫ్ ద ఫైనల్' అవార్డుతో తన విలువను ప్రదర్శించాడు. 'ఆల్ ఫార్మాట్' ప్లేయర్ అయిన బుమ్రా చాలా కాలంగా పనిభారం తగ్గించుకునేందుకు ఎంపిక చేసిన సిరీస్‌లు, మ్యాచ్‌లలోనే బరిలోకి దిగుతున్నాడు. ఈ క్రమంలో టి20 వరల్డ్ కప్ తర్వాత అతని ప్రాధాన్యతలు కూడా మారబోతున్నాయి. ఇకపై 2027 వన్డే వరల్డ్ కప్ లక్ష్యంగా బుమ్రా సిద్ధం కానున్నాడు. ఇందు కోసం రాబోయే ఏడాదిన్నర కాలంలో అతను ఎక్కువ వన్డే మ్యాచ్‌లు ఆడాలని నిర్ణయించుకున్నాడు. టి20 మ్యాచ్‌ల నుంచి చాలా వరకు అతను విరామం తీసుకునే అవకాశం ఉంది. ఈ ఏడాది జరిగే ఆసియా క్రీడలతో పాటు 2028లో లాస్ ఏంజెలిస్‌లో జరిగే ఒలింపిక్స్ కూడా టి20 ఫార్మాట్‌లోనే జరుగుతాయి. అయితే ఈ రెండు మెగా ఈవెంట్లు మినహాయించి మిగతా టి20 మ్యాచ్‌లలో ఎక్కువ భాగం బుమ్రా ఆడే అవకాశం తక్కువగా ఉంది. ఐపీఎల్ ముగిసిన తర్వాత వన్డేలపైనే అతను పూర్తి స్థాయి దృష్టి పెడతాడు. అయితే వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ కూడా కీలకం కాబట్టి టెస్టుల నుంచి బుమ్రాకు విశ్రాంతి లభించడం కష్టమే. ఈ నేపథ్యంలో కోచ్ గంభీర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్, టెస్టు, వన్డే కెప్టెన్ శుబ్‌మన్ గిల్ కలిసి బుమ్రా గురించి పూర్తి స్థాయిలో చర్చించనున్నారు. బుమ్రా ఫిట్‌నెస్ తమకు అన్నింటికంటే ముఖ్యమని, పెద్ద ఈవెంట్లలో అతని ప్రాధాన్యత గురించి చెప్పాల్సిన పని లేదని, వరల్డ్ కప్‌కు ముందు ఉండే 30--35 వన్డేల్లో బుమ్రా బరిలోకి దిగుతాడని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

# ప్రి క్వార్టర్స్‌కు బాంబ్రీ జోడీ

## ఇండియానా వెల్స్ టెన్నిస్ టోర్నీ



న్యూయార్క్: ఇండియానా వెల్స్ టెన్నిస్ టోర్నీ ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి యుకీ బాంబ్రీ జంట ప్రవేశించింది. స్వీడన్ ఆటగాడు ఆంద్రీ గోరెన్సన్‌తో జతకట్టిన బాంబ్రీ.. మంగళవారం జరిగిన రెండోరౌండ్ మ్యాచ్‌లో వరుససెట్లలో ఫ్రాన్స్ జంటను ఓడించారు. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో బాంబ్రీ జంట 6-1, 6-3తో వరుససెట్లలో ప్రత్యర్థి జంటను ఓడించి ప్రి క్వార్టర్స్‌కు చేరారు. ఫ్రాన్స్ జంట 6 అనవసర తప్పిదాలు చేయడం కూడా బాంబ్రీ-గోరెన్సన్ జోడీకి కలిసిరాగా.. ఈ మ్యాచ సుమారు 66 నిమిషాలసేపు సాగింది. 23వ ర్యాంక్‌తో ఈ టోర్నీ బరిలోకి దిగిన భారత్-స్వీడన్ జంట ప్రి క్వార్టర్స్‌లో సందెర్ అరెన్స్-జిరి లెహెక్రాలతో తలపడనున్నారు. ఈ జంటకు తొలిరౌండ్ 2వ సీడ్ జంట వైదొలగడంతో వాకోవర్ లభించింది.



"నడక చాలు, మీకు జిమ్ అవసరం లేదు" అని ఎవరైనా చెప్పడం మనలో చాలా మంది విని ఉండొచ్చు. సాధారణంగా జిమ్‌కు వెళ్లలేకపోతున్న వారికి ఇది ఓదార్పుగా అనిపించవచ్చు. జిమ్‌కు డుమ్మా కొట్టడం దానికి బదులుగా నడకను ఎంచుకోవడం అంటే అది అంత సులువైన విషయం కాదు అలాగని అసాధ్యం కూడా కాదు. జిమ్ మానడం వల్ల కలిగే నష్టాలను నడకతో భర్తీ చేయడం సాధ్యమే అంటున్నారు వ్యాయామ నిపుణులు. వారు చెబుతున్న ప్రకారం...అలా చేస్తే లాభం లేదు...

# నడకతో ఎన్నో లాభాలు!

కారు దిగి ఆఫీసు వరకు నడవడం, షాపింగ్ మాల్‌లో తిరగడం, ఫోన్‌లో మాట్లాడుతూనో, చాట్ చేస్తూనో నడవడం, పార్క్‌లో రిలాక్స్‌డ్‌గా నెమ్మదిగా వాక్ చేయడం... వంటి వాటివల్ల జిమ్ సెషన్‌ను భర్తీ చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే అవి వ్యక్తి శరీరంపై నిర్మాణాత్మక ఒత్తిడిని కలిగించవు. కార్డియో పేరిట ట్రెడ్‌మిల్, క్రాస్ ట్రైనర్, సైక్లింగ్...వగైరాలు జిమ్‌లో అందుబాటులో ఉంటాయి.
అటువంటి వ్యాయామాలతో కూడిన జిమ్ సెషన్ వదిలేస్తూ, ఆ నష్టం భర్తీ కావాలంటే ఏదో ఒక పని మీద కాకుండా నడవడం అనే పని మీద బయటకు వెళ్లాలి. అప్పుడే మన చేతులు సరిగ్గా కదులుతాయి. చూపు ముందుకు ఉంటుంది. ఒక్కో అడుగు సాధారణం కంటే ఎక్కువ దూరం పడుతుంటుంది.

**ఇలా నడిస్తే...భళా...**

స్మార్ట్‌వాచ్ లేదా ఫోన్ ఉంటే, ఒక సాధారణ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. స్థిరమైన రీతిలో గంటకు 5 కి.మీ వేగంతో 30 నిమిషాల పాటు నిర్విరామంగా నడవాలి. అంటే దాని ద్వారా మనం 2.50 కి.మీ నడుస్తామన్న మాట. ఆ వేగంతో, చాలా మంది సాధారణ నడక నుంచి బయటపడి తేలికపాటి కార్డియో శైలిలోకి వెళతారు. శ్వాస కొంచెం లోతుగా మారుతుంది. కండరాలు సాధారణ ప్రయాణ వేగం కంటే ఎక్కువ శక్తిని ఖర్చు చేయడానికి తగ్గట్టుగా వేడెక్కుతాయి. అలా 30 నిమిషాలు నాన్–స్టాప్ గా నడిస్తే గుండె, ఊపిరితిత్తులు రక్త నాళాలు గట్టి ప్రభావాన్ని ఎదుర్కొంటాయి.
దీనికి రోజువారీ తప్పక చేయాల్సిన అవసరం కూడా లేదు. వారంలో నాలుగు రోజులు సరిపోతుంది. "దానిని ఒకేలా పరిగణించినప్పుడు మాత్రమే. నడక ఒక వ్యాయామం అవుతుంది. తొలుత 5 నిమిషాల పాటు సున్నితమైన వేగంతో ప్రారంభించి ఆపై తగిన వేగంలో స్థిరంగా నడవడం అలవాటు చేసుకోవాలి. అంతే కాకుండా చేతులను వెనక్కి కట్టేయడం లాంటివి చేయకూడదు.
చేతులను దాదాపు 90 డిగ్రీల వద్ద వంచి సహజంగా ఊగుతూ ఉండేలాచూడాలి. చదునైన నేలపై 30 నిమిషాల్లో 2.3–2.7 కి.మీ. లక్ష్యంగా పెట్టుకోవాలి. వేగాన్ని తగ్గించకుండా ఉండటానికి అవసరమయితే సంగీతం లేదా పాడ్‌కాస్ట్‌లను ఉపయోగించవచ్చు. వాక్ ముగిసే సమయంలో హృదయ స్పందన రేటు తగ్గడానికి 2–3 నిమిషాల పాటు నెమ్మదించిన నడకతో ముగించాలి.

## బాల్య వివాహం అంటే

# పసిబిడ్డపై అత్యాచారమే

### ముగిసిన 100 రోజుల బాల్య వివాహ ముక్తి రథం అవగాహన యాత్ర

### ఆర్డీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్

**వనపర్తి ప్రతినిధి, మార్చి 10 (నినాదం)**

బాల్య వివాహం అనేది కేవలం సామాజిక దురాచారం మాత్రమే కాదని, అది చట్టం దృష్టిలో పసిబిడ్డపై జరిగే అత్యాచారమని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ అన్నారు. భారత ప్రభుత్వ మహిళా,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన వందరోజుల సాంద్రత కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహ ముక్త భారత్, బాల వివాహ ముక్తిరథంతో వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాల్లో అవగాహన యాత్ర ముగిసింది. ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాలోని మారుమూల గ్రామాలు, పట్టణాల్లో 'బాల వివాహ ముక్తి రథం'పర్యటించిందని, మూడు దశల్లో నిర్వహించిన ప్రచారంలో మత పెద్దలు, విద్యార్థులు, పంచాయతీలు, వివాహ సేవా నిర్వాహకులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వేల సంఖ్యలో ప్రజల చేత ప్రమాణం చేయించడం జరిగిందని, బాల్య వివాహం అంటే పసిబిడ్డపై అత్యాచారమేనని, ఇది శిక్షార్హమైన నేరమని ప్రజలకు వివరించినట్లు ఆమె పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థల నెట్‌వర్క్ 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' భాగస్వామ్యంతో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని పేర్కొన్నారు. మా నిస్వార్థ ప్రయత్నాలకు ప్రజల నుండి లభించిన స్పందన చూస్తుంటే వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ జిల్లాలో బాల్య వివాహ రహిత భారతదేశం అనే లక్ష్యానికి మనం చాలా దగ్గరగా ఉన్నామని నమ్మకం కలుగుతోందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. బాల వివాహ ముక్తి రథం రథయాత్రను వనపర్తి జిల్లాలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీతా రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి లు ప్రారంభించారని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి.సంతోష్, అదనపు ఎస్పీ శంకర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని సునంద, సిడబ్ల్యుసి చైర్మన్, డీఈవో, ఏ ఎల్ ఓ, డిసిపిఓ లు ప్రారంభించారని వివరించారు. మహబూబ్ నగర్ జిల్లాలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, జెడ్పి సీఈవో వెంకట్ రెడ్డి లు ప్రారంభించారని చెప్పారు. గత 30 రోజుల్లో ఈ రథంసుమారు 7200 కిలోమీటర్లు ప్రయాణించిందని, 730 గ్రామాలను చేరుకుందని, దాదాపు ఎనిమిది లక్షల 80 వేల మంది ప్రజలను ఈ ఉద్యమంలో భాగస్వాములను చేసిందని ఆమె గుర్తు చేశారు. ప్రధాన రహదారులకే పరిమితం కాకుండా మోటార్ సైకిళ్లు, సైకిల్ యాత్రల ద్వారా మారుమూల తండాలకు, గ్రామాలకు కూడా సందేశాన్ని చేరవేసిందని అన్నారు. ఈ ప్రచారాన్ని అత్యంత శాస్త్రీయంగా మూడు దశల్లో నిర్వహించామని చెప్పారు. మొదటి దశలో విద్యాసంస్థల్లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం, రెండవ దశలో మత పెద్దలు, వివాహ శుభకార్యాలతో సంబంధం ఉన్న కేటరర్లు, డెకరేటర్లు, బ్యాండ్ మేళం, కళ్యాణ మండప యజమానులను కలిసి వధూవరుల వయస్సు ధృవీకరించుకున్న తర్వాతే సేవలు అందించాలని కోరడం జరిగిందన్నారు. మూడవ దశలో గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామస్థులను చైతన్యపరచడం, బాల్య వివాహం అనేది కేవలం సామాజిక దురాచారం మాత్రమే కాదని, అది చట్టం దృష్టిలో పసిబిడ్డపై జరిగే అత్యాచారమని, ఇది ఒక బాలిక ఎదుగుదలను చిదిమేసి ఆమెను అనారోగ్యం, నిరక్షరాస్యత, పేదరికంలోకి నెట్టివేస్తుందిని వివరించినట్లు చిన్నమ్మ తామస్ పేర్కొన్నారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ డిసెంబర్ 4, 2025న ప్రారంభించిన ఈ 100 రోజుల ప్రచారం ఇప్పుడు ప్రజా ఉద్యమంగా మారిందని, ప్రభుత్వ యంత్రాంగం, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, సామాన్య ప్రజల మద్దతుతో 'బాల్య వివాహ రహిత జిల్లా' లక్ష్యాన్ని త్వరలోనే సాధిస్తామని చిన్నమ్మ తామస్ ధీమా వ్యక్తం చేశారు













## ఆటో రిపేర్ రంగంలో డిజిటల్ విప్లవం

భారతదేశంలో అతిపెద్ద డిజిటల్ ఎనేబుల్డ్ రిపేర్ షాప్ నెట్‌వర్క్ ఆటోరాక్స్.. ఆఫ్టర్‌మార్కెట్ ఎకోసిస్టమ్‌ను నిర్మించడానికి బూడ్మోతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా రిపేర్ షాపులు, స్పేర్ పార్ట్స్ క్యాటలాగ్‌లు, అమ్మకందారులు & ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు అన్నీ ఒకే డిజిటల్ వ్యవస్థలో రియల్ టైమ్‌లో అనుసంధానిస్తుంది. ఆటోరాక్స్ ప్రస్తుతం భారతదేశంలో 2000కిపైగా వర్క్‌షాప్‌లతో దేశంలో అతిపెద్ద డిజిటల్ గ్యారేజ్ నెట్‌వర్క్‌గా ఉంది. ఇది ఇప్పటికే 40 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. కాగా మరింత విస్తరణకు సిద్ధమవుతోంది. ఈ సంస్థ స్వతంత్ర గ్యారేజీలకు డీలర్‌షిప్ స్థాయి డిజిటల్ టూల్స్ అందించి వాటి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతోంది. ఇప్పటి వరకు ఆటోమొబైల్ రిపేర్ రంగంలో చాలా టెక్నాలజీ మార్పులు వచ్చినప్పటికీ సరైన స్పేర్ పార్ట్‌ను కనుగొనడం అనే దశలో మాత్రం చాలా సమస్యలు ఉండేవి. టెక్నీషియన్లు పని మధ్యలో ఆపి వేరే సిస్టమ్‌లలో పార్ట్స్ వివరాలు చూసుకోవాల్సి వచ్చేది. దీని వల్ల సమయం వృథా కావడం, తప్పులు జరిగే అవకాశం పెరగడం వంటి సమస్యలు ఉండేవి. ఈ సమస్యను పరిష్కరించడానికి ఆటోరాక్స్ మరియు బూడ్మో కలిసి పనిచేస్తున్నాయి. దీంతో రిపేర్ ఆర్డర్ ఒక సాధారణ డాక్యుమెంట్‌గా కాకుండా.. డయాగ్నోసిస్, పార్ట్స్ కనుగొనడం, కొనుగోలు ప్రక్రియలను కలిపే ఒక తెలివైన డిజిటల్ హబ్‌గా మారుతుంది.



# రెండు రోజుల నష్టాలకు బ్రేక్

### ట్రంప్ వ్యాఖ్యలతో మార్కెట్లకు జోష్.. లాభాల్లో ముగిసిన మార్కెట్లు

### ఇరాన్ యుద్ధం త్వరలో ముగియవచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలతో సానుకూల సంకేతాలు

### 640 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్, 233 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

రెండు రోజుల వరుస నష్టాలకు తెరదించుతూ మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. ఇరాన్‌తో యుద్ధం త్వరలోనే ముగియవచ్చంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. దీంతో అంతర్జాతీయంగా ఆందోళనలు తగ్గడంతో కొనుగోళ్లకు మద్దతు లభించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 639.82 పాయింట్లు పెరిగి 78,205.98 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 233.5 పాయింట్లు లాభపడి 24,261.6 వద్ద ముగిసింది. ఇరాన్‌తో వివాదం కారణంగా గత కొన్ని రోజులుగా అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. అయితే, ఈ వివాదం త్వరలోనే పరిష్కారమవుతుందని ట్రంప్ సూచించడంతో గ్లోబల్ మార్కెట్లలో సానుకూల వాతావరణం నెలకొంది. ఈ పరిణామంతో అంతర్జాతీయ ముడిచమురు ధరలు కూడా దిగిరావడంతో మార్కెట్లకు కలిసొచ్చింది.
ట్రేడింగ్‌లో బెంచ్‌మార్క్ సూచీల కంటే బ్రాడర్ మార్కెట్లు మెరుగైన పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.62 శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.12 శాతం మేర లాభపడ్డాయి.




రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఆటో సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. అయితే, నిఫ్టీ ఐటీ సూచీ అమ్మకాల ఒత్తిడికి గురైంది. ఆయిల్ అండ్ గ్యాస్ రంగం కూడా బలహీనంగానే కదలాడింది.
టెక్నికల్‌గా నిఫ్టీకి 24,300 వద్ద తక్షణ నిరోధం ఉందని, దానిని దాటితే 24,600 స్థాయికి చేరవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో, 24,000 స్థాయి కీలక మద్దతుగా పనిచేస్తుందని విశ్లేషకులు తెలిపారు. మధ్యప్రాచ్యంలోని పరిణామాలు, అంతర్జాతీయ ఆర్థిక సంకేతాలను బట్టి మార్కెట్ల భవిష్యత్ గమనం ఆధారపడి ఉంటుంది.




# ఇన్వెస్టర్లూ.. ఆందోళన వద్దు!

### సెబీ చైర్మన్ తుహిన్ కాంతా పాండే



రాజకీయ, భౌగోళిక సవాళ్లు ఎదురైనప్పుడు ఆందోళనకు లోనుకావద్దని క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ చైర్మన్ తుహిన్ కాంతా పాండే ఇన్వెస్టర్లకు సూచించారు. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భయాలకు లోనుకాకుండా వ్యవహరించవలసిందిగా సలహా ఇచ్చారు. దేశీయంగా ఆర్థిక మూలాలు పటిష్టంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత సవాళ్లు సద్దుమణిగే వరకూ వేచిచూడమని సూచించారు. దీర్ఘకాలంలో ఎన్ఎస్ఈ ఇండెక్స్ నిఫ్టీ పటిష్టత కొనసాగుతుందని, తద్వారా భారత్ వృద్ధి అవకాశాలను ప్రతిబింబిస్తుందని తెలియజేశారు. ఎన్ఎస్ఈ ప్రధాన ఇండెక్స్ నిఫ్టీ–50.. 30 వసంతాల వేడుక సందర్భంగా పాండే ఇన్వెస్టర్లకు పలు సూచనలు ఇచ్చారు.పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయంగా స్టాక్ మార్కెట్లు అత్యధికస్థాయిలో హెచ్చుతగ్గులను చవిచూస్తున్నట్లు పేర్కొన్నారు. కీలక నౌకా మార్గాలలో ఎదురవుతున్న అవాంతరాల కారణంగా చమురు, గ్యాస్ సరఫరాలకు విఘాతం ఏర్పడుతున్నట్లు తెలియజేశారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ సరఫరాలమధ్య సమతౌల్యం దెబ్బతింటున్నట్లు వివరించారు.

# ఎఫ్‌డీఐల నిబంధనలు సరళతరం

### చైనా ఎఫ్‌డీఐలకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్!

భారత్‌తో సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చైనా సహా మిగిలిన అన్ని దేశాల ఎఫ్‌డీఐల విషయంలో ఉన్ననిబంధనలను సరళతరం చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది. ఈ మేరకు ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాయి.

**ఎఫ్‌డీఐల నిబంధనలు కఠినతరం ఎందుకు?**

గల్వాన్ లోయలో 2020లో భారత్– చైనా సైనికుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ కారణంగా ఆ దేశంతో సంబంధాలు క్షీణించాయి. దీంతో టిక్ టాక్, వియ్‌చాట్ వంటి 200 యాప్‌లను భారత్ నిషేధించింది. ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ నుంచి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలనూ భారత్ తిరస్కరించింది. ఆ దేశం నుంచి వచ్చే ఎఫ్‌డీఐల నిబంధనలనూ కఠినతరం చేసింది.



ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని 2020లో ప్రెస్ నోట్ 3ని ప్రభుత్వం జారీ చేసింది. భారత్‌తో సరిహద్దులను పంచుకునే దేశాలన్నింటికీ ఈ ప్రెస్ నోట్ 3 వర్తిస్తుందని తెలిపింది. చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలు ఇందులో ఉన్నాయి.

**రెండేళ్ల క్రితమే ప్రస్తావన**

ఎన్డీయే మూడోసారి అధికారంలోకి వచ్చిన కొద్దిరోజులకే చైనా ఎఫ్‌డీఐల అంశం ప్రస్తావనకు వచ్చింది. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చైనా పెట్టుబడుల గురించి ప్రస్తావన ఉంది. చైనా ఎఫ్‌డీఐలతో దేశీయంగా తయారీని పెంచవచ్చని, తద్వారా ఇక్కడి నుంచి విదేశాలకు వస్తువులను ఎగుమతి చేయొచ్చని పేర్కొంది. అమెరికా, యూరప్‌లు చైనాకు ప్రత్యామ్నాయాన్ని చూస్తున్న వేళ.. ఆ ప్రయోజనాన్ని పొందొచ్చని పేర్కొంది. చైనా పెట్టుబడులను ఆహ్వానించి ఆ ఉత్పత్తులను ఎగుమతి చేయడం మెరుగైన ఆలోచనగా సర్వే అభిప్రాయపడింది. కాబట్టి చైనా ఎఫ్‌డీఐలను ప్రోత్సహించాలని పేర్కొంది. నిబంధనలు కఠినం కావడంతో చైనా నుంచి వచ్చే ఎఫ్‌డీఐలు తగ్గాయి. 2000 ఏప్రిల్ నుంచి 2025 డిసెంబర్ మధ్య చైనా నుంచి కేవలం 2.51 బిలియన్ డాలర్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. దేశంలోకి వచ్చే మొత్తం ఎఫ్‌డీఐల్లో చైనా 23వ స్థానంలో ఉంది.

### మినిమం బ్యాలెన్స్ చార్జీల రూపంలో

# రూ. 11 వేల కోట్లు వసూలు

కనీస నిల్వల నిబంధన పేరుతో ఖాతాదారుల నుంచి గడిచిన మూడేళ్లలో (2022–23 నుంచి 2024–25) ప్రైవేటు రంగ బ్యాంకులు రూ.11 వేల కోట్లు వసూలు చేసినట్లు కేంద్రం పార్లమెంట్‌కు వెల్లడించింది. ఇదే కాలంలో ప్రభుత్వరంగ బ్యాంకులు రూ.8వేల కోట్లు వసూలు చేసినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రైవేటురంగ బ్యాంకుల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యధికంగా రూ.3800 కోట్లు ఛార్జీల రూపంలో ఖాతాదారుల నుంచి వసూలు చేసిందని మంత్రి తెలిపారు. యాక్సిస్ బ్యాంక్ రూ.2,700 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ రూ.1200 కోట్లు చొప్పున వసూలు చేశాయన్నారు.
ప్రభుత్వరంగ బ్యాంకుల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ అత్యధికంగా రూ.1500 కోట్లు వసూలు చేయగా.. బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.1200 కోట్లు, ఇండియన్ బ్యాంక్ రూ.1100 కోట్లు చొప్పున వసూలు చేసినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు.




కనీస నిల్వలపై 2020 మార్చి నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛార్జీలు వసూలు చేయడం లేదు. పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్ కూడా గతేడాది నుంచి ఈ ఛార్జీలను తొలగించాయి. కరెంట్ ఖాతాల విషయంలో కొన్ని మార్పులు చేశాయి. ప్రైవేటు రంగ బ్యాంకులు మాత్రం ఇప్పటికీ కనీస నిల్వలు లేకపోతే ఛార్జీలు వసూలు చేస్తున్నాయి.

# అమ్మకానికి జాతీయ రహదారులు..

# మహారాష్ట్ర, ఏపీలోని ఆస్తుల నగదీకరణ

● **ఎన్‌హెచ్‌ఐటీ రూ.6,221 కోట్ల ఆఫర్‌కు ఎన్‌హెచ్‌ఏఐ సై**

**న్యూఢిల్లీ:** జాతీయ రహదారి ఆస్తుల నగదీకరణకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) మరోసారి సిద్ధమైంది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ (ఏపీ)లలో 310.35 కిలోమీటర్ల పొడవున ఉన్న రెండు హైవే సెక్షన్ల కోసం నేషనల్ హైవేస్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ (ఎన్‌హెచ్‌ఐటీ) రూ.6,220.90 కోట్లను ఆఫర్ చేసింది. దీనికి ఎన్‌హెచ్‌ఏఐ అంగీకరించినట్టు కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన ఓ అధికారిక ప్రకటనలో తెలియజేసింది. ఇప్పటికే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జాతీయ రహదారుల ఆస్తుల నగదీకరణ ద్వారా దాదాపు రూ.28,077 కోట్లను ఎన్‌హెచ్‌ఏఐ సమీకరించిన విషయం తెలిసిందే. కాగా, తాజా డీల్‌లో మహారాష్ట్రలోని జాతీయ రహదారి 53పై 255.97 కిలోమీటర్ల పొడవున ఉన్న అమరావతి-చిఖిలీ-టార్సోడ్ సెక్షన్, ఏపీలోని జాతీయ రహదారి 16పై 54.38 కిలోమీటర్ల పొడవున ఉన్న గుండుగొలను-చిన్న అవుతపల్లి సెక్షన్‌లు సేల్ అవుతున్నాయి. ఇదిలావుంటే ఎన్‌హెచ్‌ఐటీ అనేది ఓ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (ఇన్విట్). దీన్ని ఎన్‌హెచ్‌ఏఐ స్పాన్సర్ చేస్తున్నది. ఎన్‌హెచ్‌ఐటీ ద్వారా జరిగిన మొత్తం ఆస్తుల నగదీకరణ విలువ రూ.49,858 కోట్లుగా ఉన్నది. ఎన్‌హెచ్‌ఐటీ యూనిట్లు దేశీయ ప్రధాన స్టాక్ మార్కెట్లైన బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలలో నమోదైయ్యాయి. ఇదిలావుంటే పర్యావరణ ఒత్తిడిని తగ్గించేందుకు దేశంలోని జాతీయ



రహదారుల పొడవున బీ కారిడార్లను ఎన్‌హెచ్‌ఏఐ అభివృద్ధి చేయనున్నది. తేనెటీగలు, ఇతర పరాగ సంపర్కాల సాయంతో ఏడాదంతా జాతీయ రహదారుల వెంబడి పచ్చదనం, పూలమొక్కలతో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టనున్నామని మంగళవారం ఓ అధికారిక ప్రకటనలో కేంద్రం వెల్లడించింది.

# మెరిసిన బ్యాంకింగ్ షేర్లు.. సెన్సెక్స్ 650, నిఫ్టీ 212 పాయింట్లు వృద్ధి

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ రెండూ 0.8 శాతం మేర పుంజుకున్నాయి. విద్యుత్తు, బ్యాంకింగ్, ఇతర ఆర్థిక రంగ షేర్లకు మదుపరుల కొనుగోళ్ల మద్దతు లభించడం కలిసొచ్చింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 650.39 పాయింట్లు లేదా 0.79 శాతం ఎగిసి 83,277.15 వద్ద స్థిరపడింది. ఫలితంగా బీఎస్‌ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.3,11,982.13 కోట్లు పెరిగి రూ.4,68,58,625.33 కోట్లకు చేరింది. ఇక నిఫ్టీ 211.65 పాయింట్లు లేదా



0.83 శాతం ఎగబాకి 25,682.75 వద్ద నిలిచింది. అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు మదుపరుల సెంటిమెంట్‌ను బలపర్చాయని ట్రేడర్లు చెప్తున్నారు. ముడి చమురు ధరల్లో స్థిరత్వం కూడా మార్కెట్ల లాభాలకు దోహదం చేసిందంటున్నారు. కాగా, సెన్సెక్స్ షేర్లలో పవర్‌గ్రిడ్ విలువ గరిష్ఠంగా 4.45 శాతం పెరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, కొటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ షేర్లూ లాభపడ్డాయి. రంగాలవారీగా పవర్, యుటిలిటీస్, బ్యాంకింగ్, రియల్టీ షేర్లు ఇన్వెస్టర్లను ఆకట్టుకున్నాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ 0.95 శాతం పెరుగగా, స్మాల్‌క్యాప్ 0.16 శాతం పడిపోయింది.

# ఐపీవోకి గౌడియం ఐవీఎఫ్




**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లోకి మరో సంస్థ అడుగుపెట్టబోతున్నది. ఫెర్టిలిటీ సేవల సంస్థ గౌడియం ఐవీఎఫ్ అండ్ మహిళా హెల్త్ లిమిటెడ్..ఐపీవో ప్రతిపాదనకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. షేరు ధరల శ్రేణిని రూ.75-79 గా నిర్ణయించింది. ఈ నెల 20న ప్రారంభంకానున్న వాటాల విక్రయం ఈ నెల 24న ముగియనున్నది. రెండు శాతానికి సమానమైన షేర్లను బహిరంగా మార్కెట్లో విక్రయించడం ద్వారా సంస్థకు రూ.165 కోట్ల నిధులు సమకూరనున్నాయి. ఫెర్టిలిటీ విభాగం నుంచి వస్తున్న తొలి ఐపీవో సంస్థ ఇదే కావడం విశేషం.

# భెల్‌కు 1,500 కోట్ల ఆర్డర్

**న్యూఢిల్లీ:** విద్యుత్ పరికరాల తయారీ సంస్థ భెల్ మరో భారీ ప్రాజెక్టును చేజిక్కించుకున్నది. స్టీల్ అథార్టీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(సెయిల్) నుంచి రూ.1,200-1,500 కోట్ల విలువైన విద్యుత్ ప్లాంట్ ప్రాజెక్టు లభించినట్టు సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. ఇందుకు సంబంధించి ఇరు సంస్థల మధ్య నేడు అధికారిక ఒప్పందం జరిగింది. బర్న్‌పూర్‌లో సెయిల్ సంయుక్తంగా 4.08 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన స్టీల్ ప్లాంట్‌లోనే ఈ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నది. ఈ ప్రాజెక్టు వచ్చే 39 నెలల్లో అందుబాటులోకి రానున్నది.

## 3 నెలల గరిష్ఠానికి వాణిజ్య లోటు.. జనవరిలో 34.68 బిలియన్ డాలర్లుగా నమోదు

**న్యూఢిల్లీ:** దేశ ఎగుమతులు, దిగుమతుల మధ్య అంతరం అంతకంతకూ పెరిగిపోతున్నది. జనవరిలో 3 నెలల గరిష్ఠాన్ని తాకుతూ వాణిజ్య లోటు 34.68 బిలియన్



డాలర్లుగా నమోదైంది. ఈసారి ఎగుమతులు స్వల్పంగా 0.61 శాతం పెరిగి 36.56 బిలియన్ డాలర్లుగా ఉంటే.. దిగుమతులు మాత్రం 19.2 శాతం ఎగిసి 71.24 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది వాణిజ్య లోటును ఎగదోసింది. ఇక అధిక ధరల నేపథ్యంలో దిగుమతుల్లో బంగారం, వెండి వాటా గణనీయంగా పెరిగి వరుసగా 12 బిలియన్ డాలర్లు, 2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ముడి చమురు దిగుమతులు 0.24 శాతం తగ్గి 13.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అమెరికాకు తగ్గుముఖం అమెరికాకు భారతీయ ఎగుమతులు గత నెలలో 21.77 శాతం క్షీణించాయి. 6.6 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. అగ్రరాజ్యం విధించిన అధిక సుంకాల ప్రభావం కనిపించింది. సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబర్ నెలల్లోనూ పతనం చూసిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే అమెరికా నుంచి భారత్‌కు జరిగిన దిగుమతులు 23.71 శాతం పెరిగి 4.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

# మార్కెట్లోకి మారుతి ఈ-విటారా.. ప్రారంభ ధర రూ 10.99 లక్షలు




**న్యూఢిల్లీ:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..ఎలక్ట్రిక్ వాహన సెగ్మెంట్‌లోకి ఎట్టకేలకు ప్రవేశించింది. కిందటేడాది చివర్లో ప్రదర్శించిన తన తొలి ఎలక్ట్రిక్ మాడల్ ఈ-విటారాను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ.10.99 లక్షలుగా నిర్ణయించింది. బాస్(బ్యాటరీ-యాస్-సర్వీసెస్) ఆప్షన్‌తో కొనుగోలు చేయవచ్చును. ఇందుకోసం కొనుగోలుదారుడు అదనంగా కిలోమీటర్‌కు రూ.3.99 చొప్పున చెల్లించాల్సివుంటుంది. 61 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 543 కిలోమీటర్లు ప్రయాణించ నుండగా, 49 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన మాడల్ 440 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. ఆన్‌లైన్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద రూ.21 వేలు చెల్లించి ముందస్తుగా ఈ కారును బుకింగ్ చేసుకోవచ్చునని తెలిపింది. ఇందుకోసం సంస్థ 1,100 నగరాల్లో 2 వేల చార్జింగ్ పాయింట్లను ఇప్పటికే ఏర్పాటు చేసింది. 2030 నాటికి దేశవ్యాప్తంగా లక్ష చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నది. మారుతి చరిత్రలో ఇదొక కీలక మైలురాయి వంటిదని, ఎలక్ట్రిక్ రంగంలో తొలి అడుగుపడిందని, భవిష్యత్తులో ఈ సెగ్మెంట్ మరింత బలోపేతం అయ్యే అవకాశాలున్నాయని మారుతి సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ తెలిపారు. గడిచిన రెండేండ్లలో ఈవీ మార్కెట్ 4-5 శాతం వృద్ధిని నమోదు చేసుకుంటుందన్నారు. ఈ కారును ఇప్పటికే విదేశాల్లో సుజుకీ మోటర్ కార్పొరేషన్‌తో కలిసి విక్రయిస్తున్నది.


## ఆర్‌సీబీ మహిళా టీమ్‌కు చేతక్ స్కూటర్లు

**పుణె:** ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ బజాజ్ ఆటో లిమిటెడ్... మహిళా టీ-20 లీగ్‌లో గెలుపొందిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మహిళా టీం ప్రతి ఒక్క సభ్యురాలుకు నూతన చేతక్ సీ25ని బహుమతిగా అందచేస్తున్నట్టు సంస్థ ప్రకటించింది. ఇప్పటికే ఆర్‌సీబీ మహిళా టీమ్‌కు భాగస్వామిగా వ్యవహరిస్తున్న చేతక్..తాజాగా ఐపీఎల్ మహిళా టీమ్ విజేతలకు ఉచితంగా స్కూటర్‌ను ఇస్తున్నట్టు కంపెనీ ప్రెసిడెంట్ సుమీత్ నారంగ్ తెలిపారు.



# దిగొస్తున్న పుత్తడి.. 2 శాతం వరకు తగ్గిన తులం ధర

## రూ.5 వేలు దిగొచ్చిన కిలో వెండి




**న్యూఢిల్లీ:** బంగారం, వెండి ధరలు కొండదిగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ లేమి కారణంగా దేశీయంగా ధరలు 2 శాతం వరకు తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. కిలో వెండి రూ.2.45 లక్షలకు దిగిరాగా, బంగారం రూ.1.57 లక్షలకు దిగొచ్చింది. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించిన సమాచారం ఆధారంగా వెండి రూ.5 వేలు లేదా 2 శాతం తగ్గి రూ.2.45 లక్షలకు పడిపోయినట్టు తెలిపింది. సోమవారం ఈ ధర రూ.2.50 లక్షలుగా ఉన్నది. వెండితోపాటు 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.2,200 లేదా 1.4 శాతం తగ్గి రూ.1,57,000కి తగ్గింది. ఆసియా మార్కెట్లకు సెలవు కావడం, మరోవైపు అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు తగ్గుముఖం పట్టడంతో భవిష్యత్తులో యూఎస్ ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలని చాయిస్ బ్రోకింగ్ కమోడిటీ అనలిస్ట్ కావేరి మోర్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ వెండి 1.65 డాలర్లు లేదా 5.15 శాతం తగ్గి 73.58 డాలర్లకు పడిపోయింది. అలాగే బంగారం 3.04 శాతం తగ్గి 4,907.70 డాలర్ల వద్ద ఉన్నది. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య చర్చలు ప్రారంభం కావడంతో వరుసగా రెండు రోజులుగా అతి విలువైన లోహాల ధరలు దిద్దుబాటునకు గురవుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ రీసర్చ్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

# రెండోరోజూ లాభాల్లో సూచీలు.. సెన్సెక్స్ 173, నిఫ్టీ 42 పాయింట్ల వృద్ధి



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో దూసుకుపోతున్నాయి. బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్ల లభించిన మద్దతుతో వరుసగా రెండోరోజూ మంగళవారం సూచీలు లాభపడ్డాయి. 83,598 నుంచి 82,987 పాయింట్ల మధ్య కదలాడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 173.81 పాయింట్లు అందుకొని 83,450.96 వద్ద ముగిసింది. దీంతో బీఎస్‌ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.1,52,688.24 కోట్లు పెరిగి రూ.4,70,11,313.57 కోట్లు(5.18 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నాయి. మరో సూచీ నిఫ్టీ 42.65 పాయిం ట్లు ఎగబాకి 25,725.40 వద్ద స్థిరపడింది. ఐటీ రంగ సూచీ కరెక్షన్‌కు గురైనప్పటికీ ఇతర రంగాల షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుతో లాభాలను కొనసాగించాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. ఐటీసీ, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, లార్సెన్ అండ్ టుబ్రో, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, టైటాన్, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, సన్‌ఫార్మాస్యూటికల్స్, మారుతి సుజుకీ, ఇండిగో, ఎస్బీఐ, టెక్ మహీంద్రా షేర్లు లాభాల్లో ముగిశాయి. మరోవైపు, ఎటర్నల్, టాటాస్టీల్, ట్రెంట్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి.

# ఆంథ్రోపిక్- ఇన్ఫీ జట్టు




**న్యూఢిల్లీ:** కృత్రిమ మేధస్సు (ఏఐ)లో సరికొత్త సంచలనం, అమెరికాకు చెందిన కంపెనీ ఆంత్రోపిక్‌తో.. భారతీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థల్లో ఒకటైన ఇన్ఫోసిస్ జట్టు కట్టింది. టెలికమ్యూనికేషన్స్, ఆర్థిక సేవలు, తయారీ, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి తదితర కంపెనీల కోసం అత్యాధునిక సంస్థాగత ఏఐ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తేవడం, అభివృద్ధిపర్చడానికి ఆంత్రోపిక్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మంగళవారం ఇన్ఫోసిస్ ప్రకటించింది. ముందుగా టెలికాం రం గంలో ఆంత్రోపిక్ సహకారాన్ని ఇన్ఫోసిస్ తీసుకోనున్నది. ఈ మేరకు ఓ ప్రకటనలో కంపెనీ పేర్కొన్నది. 'ఓ రెగ్యులేటెడ్ ఇండస్ట్రీలో పనిచేసే ఏఐకి, డెమోలో ఉన్న ఏఐ మాడల్‌కు మధ్య చాలా అంతరం ఉన్నది. ఈ దూరాన్ని తొలగించడానికి ఆయా రంగాల్లో సమర్థవంతమైన నైపుణ్యం అవసరం. ఇన్ఫోసిస్‌కు టెలికాం, ఆర్థిక సేవలు, తయారీ రంగాల్లో అలాంటి నైపుణ్యమే ఉన్నది' అని ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడీ అన్నారు.

నినాదం

# వారానికో బాతు గుడ్డు తినండి..!

## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు



రుచికరమైన, పోషకమైన ప్రత్యామ్నాయం బాతుగుడ్లు. వాటిలో ప్రోటీన్, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అదనంగా బాతు గుడ్లు, కోడి గుడ్ల కంటే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల సాంద్రతను కలిగి ఉంటాయి. ఇవి గుండె, మెదడుకు మేలు చేస్తాయి. బాతు గుడ్లు కొంతమందికి సులభంగా జీర్ణమవుతాయి. మీ ఆహారంలో బాతు గుడ్లను చేర్చుకోవడం వల్ల మీ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. కోడి గుడ్ల కంటే రెట్టింపు

బాతు గుడ్లు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కోడి గుడ్లకు విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వారానికి ఒకసారి బాతు గుడ్లు ప్రయోజనం బాతు గుడ్లు వల్ల



కలుగుతుంది. బాతు గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా చాలా ఎక్కువ. మన గుండె, మెదడు, జ్ఞాపకశక్తికి ఈ ప్రయోజనాలన్నీ చాలా మంచివి. బాతు గుడ్లు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. ఇది బరువు నిర్వహణ, కండరాల పెరుగుదల, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. బాతు గుడ్లు చాలా తేలికగా జీర్ణమవుతాయి. కోడి గుడ్ల కంటే బాతు గుడ్లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయని, పరిమాణం పరంగా మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. వారానికి ఒకసారి బాతు గుడ్డు మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. బాతు గుడ్లలో యాంటీఆక్సిడెంట్ చర్యలో గణనీయమైన పెరుగుదల గమనించబడింది. బాతు గుడ్లలో ఉండే కెరోటినాయిడ్స్, అమినో యాసిడ్స్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ నివారణకు బాతు గుడ్లను ముఖ్యమైన ఆహారంగా తీసుకోవచ్చు. కోడి గుడ్ల కంటే డీసాల్టెడ్ బాతు గుడ్డులోని తెల్లసొన మంచి కాల్షియం శోషణను కలిగి ఉంటుంది. బరువు నియంత్రణతో పాటు, బాతు గుడ్లు కండరాల ఆరోగ్యానికి, బలానికి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాతు గుడ్లు కండరాల బలాన్ని పెంచుతుంది. కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

## ఎండు ద్రాక్ష నీరు ఇలా తాగారంటే.. కేవలం 10 రోజుల్లోనే ఆ సమస్యలన్నీ పరార్..!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, వాకింగ్, హెల్దీ డైట్, జిమ్ ఇలా చాలానే ట్రై చేస్తున్నారు. అయితే కొన్ని రకాల సింపుల్ చిట్కాలతో కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎండు ద్రాక్ష వాటర్ ఎంతగానో సహకరిస్తుంది. ప్రతిరోజూ ఎండు ద్రాక్ష నీరు తాగుతూ, మంచి డైట్ మెయిన్ టైన్ చేస్తూ.. వ్యాయామం చేస్తే మీకు కేవలం 10 రోజుల్లోనే రిజల్ట్ కనిపిస్తుంది. ఇలాంటి వాటర్ తాగడం వల్ల మీ బాడీ కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. మరి ఇంకా ఎండు ద్రాక్ష నీటిని తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. బాడీని డిటాక్సిఫికేషన్ చేస్తుంది: ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరం డీటాక్సిఫై అవుతుంది. రోజు వారీ జీవితంలో మనకు తెలియకుండానే కాలుష్యం, తినే ఆహారం ఇలా రకరకాల కారణాల వల్ల శరీరంలో మలినాలు అనేవి చేరతాయి. కాబట్టి ఎండు ద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. శరీరం ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి కూడా లభిస్తుంది. నిద్ర లేమి సమస్యలను దూరం చేస్తుంది: బరువు పెరిగేందుకు నిద్ర లేమి సమస్యలు కూడా ఒక కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోతే.. తిన్నది అరగక.. పొట్టలో కొవ్వు అనేది నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా గ్యాస్ అసిడిటీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి మీరు ఎండు ద్రాక్ష నీటిని తాగితే నిద్ర లేమి సమస్యల్ని దూరం చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: ఎండు ద్రాక్ష నీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటివి లభ్యమవుతాయి. ఇవి శరీరంలోని ద్రవాల స్థాయిల్ని కంట్రోల్‌లో ఉంచుతుంది. చెమట వల్ల కోల్పోయిన శక్తి ఈ నీళ్ల వల్ల తిరిగి వస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు, కండరాల తీరును సరి చేస్తుంది. గట్ హెల్త్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల గట్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. శరీరంలో నుంచి మలినాలన్నీ బయటకు పంపుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. వెయిట్ లాస్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల తక్కువ రోజుల్లోనే బరువు తగ్గుతారు. ఎండు ద్రాక్ష నీటిలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. గోరు వెచ్చటి నీటిలో 3 లేదా 4 ఎండు ద్రాక్షను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం లేవగానే ఆ నీటిని తాగి ఎండుద్రాక్ష తినాలి.

## తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఏమవుతుందో తెలుసా..? నమ్మలేని లాభాలు..



ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

## క్యాన్సర్ భూతాన్ని పారదోలే అద్భుత ఫలం.. ఎక్కడ కనిపించినా వదిలిపెట్టకండీ!



ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ మూడు పదార్థాలు కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఈ పండు తింటే జీర్ణం సులువుగా కడుపు క్లీన్ చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. బీటా-కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ-క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఆప్రికాట్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు. ఆప్రికాట్ కూడా కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ పండు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆప్రికాట్ పండ్లు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ తగ్గకుండా కాపాడుతాయి. అంటే మీరు ఎంత కష్టపడి పనిచేసినా శరీరం బలహీనపడకుండా ఉంటుంది.

## వయసు పెరిగినా యవ్వనంగా కనిపించాలంటే.. ఈ పండ్లు తినండి! ఏంజెల్స్‌లా మెరిసిపోతారు

ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ యవ్వనంగా, అందంగా కనిపించాలని కోరుకుంటారు. దీని కోసం అనేక రకాల చికిత్సలు కూడా తీసుకుంటూ ఉంటారు. బ్యూటీ పార్లర్లలలో రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. కానీ ప్రతీసారి ఆశించిన ఫలితాలు అందకపోవచ్చు. నిజానికి, చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొన్ని ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి. అలాగే చెడు జీవనశైలి కారణంగా కూడా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఏది ఏమైనప్పటికీ, వేసవి కాలంలో సూర్యుని కిరణాల కారణంగా చర్మం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల అతి చిన్న వయసులోనే వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖంపై, ముడతలు, మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. బెర్రీ పండ్లు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు బెర్రీలలో పుష్కలంగా లభిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ తినడం వల్ల చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలో వేగవంతమైన మార్పులను నెమ్మదించేలా చేస్తాయి. దీనితో పాటు బెర్రీలు ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో కూడా సహాయపడతాయి. డ్రై ఫ్రూట్స్ బాదం, వాల్‌నట్, జీడిపప్పు, వాల్‌నట్, గుమ్మడికాయ గింజలు వంటి డ్రై ఫ్రూట్స్ చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చర్మానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్ రోజూ తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్-ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా చర్మానికి అందుతాయి. కొవ్వు చేప నాన్ వెజ్ ఫుడ్ ఇష్టపడే వారు చర్మాన్ని కాపాడుకోవడానికి ఫ్యాటీ ఫిష్ ను తమ డైట్ లో చేర్చుకోవచ్చు. చర్మంపై కనిపించే వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొవ్వు



చేపలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటితోపాటు గ్రీన్ టీ ద్వారా కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి.

## అధిక రక్తపోటు ఎంత ప్రమాదమో తెలుసా? నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదంటున్న నిపుణులు



హైపర్ టెన్షన్ కూడా ఓ విధమైన సైలెంట్ కిల్లర్. అధిక రక్తపోటు ప్రాణాలను నెమ్మదిగా హరిస్తుంది. మీకూ అధిక రక్తపోటు సమస్య ఉంటే ప్రతిరోజూ తప్పకుండా మెడిసిన్ తీసుకోవాలి. అధిక రక్తపోటు వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. అసలు అధిక రక్తపోటు ఎందుకు దాడి చేస్తుంది? ఈ సమస్యను ఎలా నియంత్రించవచ్చు వంటి వివరాలు నిపుణుల మాటల్లో తెలుసుకుందాం. బిర్లా హార్ట్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సబ్యసాచి పాల్ మాట్లాడుతూ.. రక్తపోటు వెనుక అనేక జీవనశైలి కారకాలను వివరించారు. వీటిలో వ్యాయామం నుంచి ఊబకాయం, ధూమపానం వరకు అనేక కారకాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని డాక్టర్ సబ్యసాచి పాల్ అంటున్నారు. కానీ రోజువారీ ఏరోబిక్ వ్యాయామం రక్తపోటును పెంచుతుంది. ముఖ్యంగా రక్తపోటు అదుపులో లేని వారు, శరీర బరువు పెరిగినవారికి, ఊబకాయంతో బాధపడుతున్నవారికి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఊబకాయం కారణంగా అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా తరచుగా సంభవిస్తుంది. ఇది రక్తపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రిజర్వేటివ్స్, చక్కెర, ఉప్పుతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటుకు కారణమని డాక్టర్ సబ్యసాచి పాల్ చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు, సోడియం ఉంటుంది. ఇవి అధిక రక్తపోటుతో పాటు కిడ్నీ సమస్యలు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి ఫాస్ట్ ఫుడ్ మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ పాల్ సూచిస్తున్నారు. జీవనశైలి కారకాలు మాత్రమేకాకుండా, రక్తపోటుకు మరొక కారకం కూడా ఉంది. అధిక రక్తపోటుకు ఒత్తిడి కూడా కారణం. ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. మీరు హైపర్‌టెన్షన్ రోగి అయితే, ప్రతిరోజూ తప్పనిసరిగా మందులు వాడాల్సి ఉంటుంది. బిఎమ్ బిర్లా హార్ట్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజన్ సియోటియా ఈ విషయాన్ని సూచిస్తున్నారు. చాలా మంది హైపర్ టెన్షన్ కు చికిత్స తీసుకోరని డాక్టర్ అంజన్ అంటున్నారు. సగం కంటే ఎక్కువ మందికి తమకు అధిక రక్తపోటు ఉందనే విషయమే తెలియదు. ఎందుకంటే వారు ఎప్పుడూ రక్తపోటును క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోరు. అలాగే దీనిపై అవగాహన ఉన్న రోగులలో కూడా సగం మంది రోగులు రోజూ మందులు తీసుకోరు. ఈ కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుంది. చికిత్స చేయకపోతే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. దీంతో పక్షవాతం, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తరచుగా రక్తపోటు పరీక్షించుకోవాలి. అలాగే మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇలాచేస్తే రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుంది.

లయక్వారి చిత్రం





# రవితేజ చిత్రంలో తమన్నా?

కాస్త విరామం వచ్చేసిందనే అభిప్రాయం కలిగేలోపే తెలుగులో మరో కీలకమైన అవకాశాన్ని సొంతం చేసుకుని రేసులోకి వచ్చేస్తుంటుంది తమన్నా. దాదా పు రెండు దశాబ్దాలుగా ఆమె తెలుగు చిత్ర పరిశ్రమలో తరచూ అవకాశాల్ని అంది పుచ్చు కుంటూ ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ మధ్య హిందీలోనే ఎక్కువగా నటిస్తున్న ఆమె... త్వరలోనే రవితేజతో కలిసి సందడి చేయనుందని తెలుస్తోంది. రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఇరుముడి' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తోంది. ఇందులో మరో కీలక పాత్ర ఉంటుందని, ఆ పాత్ర కోసం తమన్నాని ఎంపిక చేశారని సమాచారం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. తండ్రీ కూతురు మధ్య అనుబంధం, భక్తి మేళవింపుగా రూపొందుతున్న చిత్రమిది.

# ప్రీమియర్స్‌తోనే 'దురంధర్ 2' షేకింగ్

19న రాబోతున్న 'దురంధర్-2' మీద అంచనాలు తారాస్థాయికి చేరాయి. విడుదలకు ముందు రోజు సాయంత్రం. దేశవ్యాప్తంగా పెయిడ్ ప్రీమియర్స్ ఫిక్స్ చేస్తూ.. 12 రోజుల ముందే అడ్వాన్స్ బుకింగ్స్ని చిత్ర బృందం మొదలు పెట్టేసింది. రేపో, ఎల్లుండో సినిమా రిలీజవుతున్నట్లుగా జనం ఎగబడి ప్రీమియర్స్ టికెట్లు కొంటున్నారు. దేశవ్యాప్తంగా ఈ సినిమాకు డిమాండ్ మామూలుగా లేదు. హైదరాబాద్లో పెయిడ్ ప్రీమియర్స్ షోల బుకింగ్స్ స్టేటస్ చూస్తే షాక్ అవ్వాల్సి వస్తోంది. టాలీవుడ్ టాప్ స్టార్ల సినిమాల రేంజ్లో టికెట్లు అమ్ముడవుతున్నాయి. 'దురంధర్-2' రిలీజ్ రోజే తెలుగు నుంచి పవన్ కళ్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్' రిలీజ్ కాబోతోంది. దానికీ ముందు రోజు పెయిడ్ ప్రీమియర్స్ వేయబోతున్నారు. ఐతే ఆ షోలకు స్పెషల్ రేట్లు తెచ్చుకునే ప్రయత్నంలో ఉంది టీం. కానీ కోర్టు ఆదేశాల కారణంగా అది అంత తేలిగ్గా సాధ్యమయ్యేలా లేదు.




# వేసవికి సిద్ధమవుతున్న దీవాన



'శుభం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యువ నటుడు హర్షిత్‌రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'దీవాన'. ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్‌పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి రూపొందిస్తున్నారు. ఇటీవల వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ సినిమా స్టోరీ పోస్టర్‌కు మంచి వచ్చింది. ఇంటెన్స్ లవ్‌స్టోరీగా వస్తున్న ఈ చిత్రం హర్షిత్‌రెడ్డి కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా కానుందని టీమ్ పేర్కొంటోంది. ఈ సినిమాను ఈ వేసవిలోనే గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయనుంది. ఈ విషయాన్ని సంస్థ అధికారికంగా మంగళవారం ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రానికి డీవోపీ: వంశీ పచ్చిపులుసు; సంగీతం: ఈశ్వర్ చంద్; ఎడిటర్: హృషికేశ్ పాస్పుల్

# ఆర్య 40తో స్టార్‌డమ్ వర్కౌట్!

టాలీవుడ్ బ్యూటీ వైష్ణవి చైతన్య తన కెరీర్‌లో మరో ముందడుగులు వేసింది. చిన్న పాత్రలు చేస్తూ 'బేబీ' సినిమాలో హీరోయిన్‌గా ఒక్కసారిగా చిత్రసీమను ఊపే సిన ఈ ముద్దుగుమ్మ ఇక కోలీవుడ్‌లో పాగా వేసేందుకు సిద్ధమైంది. తెలుగులో వరుస అవకాశాలతో దూసుకుపోతున్న వైష్ణవి ఇప్పుడు ఏకంగా తమిళ స్టార్ హీరో ఆర్య సరసన నటించే బంపర్ ఆఫర్ కొ ట్టేసింది. తమిళ స్టార్ హీరో ఆర్య కెరీర్‌లో 40వ మైలురాయిగా ఓ సిని మా రూపొందుతోంది. 'ఆర్య-40'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రంలో వైష్ణవిచైతన్య కథానాయికగా ఎంపికైంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన ఇన్‌స్టా వేదికగా వెల్లడిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది. జిమ్ హీరో ఆర్యతో కలిసి వర్కవుట్స్ చేస్తున్న ఫొటోను షేర్ చేస్తూ 'ఆర్య-40 లోడింగ్.. పని జరుగుతోంది' అంటూ క్యాప్షన్ ఇచ్చింది వైష్ణవి. తెలుగులో మాంచి ఫేమ్ రాబట్టుకున్న వైష్ణవి.





# వీరనారి సత్యవతి

'ఘాజీ', 'అంతరిక్షం' చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు సంకల్ప్ రెడ్డి. ఇప్పుడాయన గోపీచంద్ కథానాయకుడిగా ఓ చిత్రాన్ని తెరకెక్కి స్తున్నారు. శ్రీనివాసా చిట్టూరి నిర్మాత. చారిత్రక డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రంలో కథానాయికగా రీతూ వర్మ నటిస్తున్నారు. ఆ విషయాన్ని చిత్రబృందం మంగళవారం ప్రకటిస్తూ, సినిమాలో రీతూవర్మ పోషిస్తున్న పాత్ర లుక్‌ని విడుదల చేసింది. విల్లు ఎక్కుపెట్టి ఓ యోధురాలి లుక్‌లో కనిపిస్తున్న రీతూవర్మ... ఇందులో 7వ శతాబ్దానికి చెందిన సత్యవతి అనే శక్తిమంతమైన గిరిజన మహిళగా నటిస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. వెలుగు చూడని చరిత్రలోని ఓ అధ్యాయంతో రూపొందుతున్న చిత్రమిదని, కథానాయకుడు గోపీచంద్ కూడా ఇందులో ఓ వీరుడిగా అలరించనున్నారని స్పష్టం చేశాయి. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. త్వరలోనే విడుదల తేదీపైనా స్పష్టత రానుంది.





# అతీంద్రియ అంశాలు... ఊహించని మలుపులు

పూర్ణ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'డార్క్ నైట్' ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. జి.ఆర్.ఆదిత్య దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. త్రిగుణ్, విధార్థ్, సుభాశ్రీ రాయగురు ప్రధాన పాత్రధారులు. సురేశ్‌రెడ్డి కొవ్వూరి నిర్మించారు. పట్లోళ్ల వెంకట్‌రెడ్డి సమర్పకులు. నిర్మాత మాట్లాడుతూ "నాలుగు ప్రధాన పాత్రల చుట్టూ తిరిగే కథ ఇది. నలుగురి జీవితాల్లోని రహస్యాలు, సంక్లిష్టమైన భావోద్వేగాలు, సంఘర్షణలు కథని ఉత్కంఠభరితంగా మార్చేస్తాయి. అతీంద్రీయ అంశాలతో కూడిన ఊహించని మలుపు ప్రేక్షకుల్ని మరింతగా ఆశ్చర్యపరుస్తుంది. నేటి తరానికి సంబంధించిన అంశాలు, వారి అనుభవాల్ని ప్రతిబింబిస్తూ సాగే ఈ చిత్రం ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతుంద"న్నారు. ఈచిత్రానికి సంగీతం: మిస్కిన్, ఛాయాగ్రహణం: కార్తీక్ ముత్తుకుమార్.

# 'మిరాకిల్' నా కెరీర్ బెస్ట్: హెబ్బా పటేల్



సైదా ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న వినూత్న కథాచిత్రం 'మిరాకిల్'. ఇందులో రణధీర్ బీసు హీరోగా, హెబ్బా పటేల్ హీరోయిన్ గా నటిస్తుండగా.. సీనియర్ హీరోలు సురేష్, శ్రీరామ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం మూడో షెడ్యూల్ హైదరాబాద్ పరిసర గ్రామమైన "కొండమడుగు"లో పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా హీరోయిన్ హెబ్బా పటేల్ మాట్లాడుతూ.. 'కుమారి 21ఎఫ్, ఈడో రకం -ఆడో రకం, ఓదెల రైల్వే స్టేషన్ వంటి బ్లాక్ బస్టర్స్ నా కెరీర్లో ఎన్నో ఉన్నప్పటికీ... తాజాగా నేను చేస్తున్న 'మిరాకిల్' నా కెరీర్లో మోస్ట్ మెమరబుల్ మూవీ అవుతుంది. థాంక్స్ టు డైరెక్టర్ ప్రభాస్ నిమ్మల' అని అన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrialp Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL/2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL: +91 8333068787